⏩Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents........... సత్యము సంతవీధిలో పడియున్నది. యెషయా 59:14

# సత్యమునకై పోరాటం

Editor & Publisher : Evangelist : Isaac E. Kusuma
Website : www.aotle-india.org
e-mail : satyamunakaiporatam@gmail.com

Head Office : AOTLE-India P.B. No. 28 Jeedimetla, Hyderabad-500855
Admn. Office : AOTLE-India P.B. No. 49 Bhimavaram-534 201, W.G.Dt. A.P.
Br. Office : AOTLE-India Lolla-533 237 Atreyapuram Mandal E.G.Dt. A.P.
Founded : AOTLE-India P.B. No. 1 Malikipuram-533 253, E.G.Dt. A.P.

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01/2009-2011**
Valid upto 12/2011
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**
To:

VOLUME :13 | Tebet-Shebat 5772 (Jan : 2012) | Pages : 8 | Issue : 162

**హెచ్చరిక : - ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# హ్యాపీ క్రిస్‌మస్ – హ్యాపీ న్యూ ఇయర్

డిశెంబర్ నెల వస్తుండగానే మనకు తరచుగా వినిపించే మాట క్రిస్టమస్ "మాస్సె క్రిష్ట" అను రెండు లాటిన్ పదములనుండి క్రిస్టమస్ అనే మాట వచ్చింది. క్రిస్టమస్ అనగా క్రిస్టోస్ మాస్ అంటే **"సూర్యదేవుని పండుగ"** అని అర్థం, ఈ తప్పుడు పండుగను క్రీ॥శ 354లో లైబేరియస్ మరియు కాన్స్టంటైన్ చక్రవర్తి మొదలగువారు డిశెంబర్ 25న క్రీస్తు జన్మదినంగా చేయాలని సంఘాలకు అదేశించారు. అపోస్తలులు ఎవరూ దీనిని ఆచరించలేదు. మెస్సీయ ఆచరించమని బైబిలులో ఎక్కడా ఆజ్ఞాపించలేదు. ఎన్‌సైక్లోపీడియాలన్నీ ఇది క్రైస్తవుల / యూదుల పండుగ కాదని ఖండిస్తున్నవి.

The Roman Bishop Liberius is said to have chosen Dec. 25 as the birthday of Jesus in about 350 A.D. In 360 A.D. Emperor Constentine, follower of Mithras, converted to Christianity after seeing a vision of a cross of light against the sun with a sign that said. By this sign shall you conquer. He conquered Rome, established Christianity as the state religion and declared December 25th the birthday of Christ. He also introduced sunday as a hoiy day in a new seven day week.

నిమ్రోదు తన తల్లియైన సెమిరామిస్‌తో అక్రమ సంబంధం వలన అతని మరణానంతరము తమ్మూజు అను బిడ్డను కనినది. ఈ సెమిరామిస్ (అకాశపురాణి) నిమ్రోదు మరణానంతరం ఆత్మరూపిగా సంచరించుచున్నాడనియు, చనిపోయి సూర్యునిలో ఐక్యమైపోయిన నిమ్రోదు తన గర్భం ద్వారా తన ప్రజలను ఏలుటకు వచ్చుచున్నట్లుగాను, ఎండిపోయిన ఒక మొద్దునుండి సతతహరిత వృక్షము (ఇదే క్రిస్మస్ చెట్టు) మొలిచినట్లును ఆపచ్చని చెట్టు క్రిందనున్న బాలునికి ప్రజలందరూ కానుకలు అర్పించుచుండుటయు, ఆపచ్చని వృక్షమును ఆరాధన స్థలమందుంచిన యెడల నిమ్రోదు దీవెనలు ఉంచుననియూ కలగని ప్రజలకు బోధించినది. డిశెంబర్ 24రాత్రి తమ్మూజు పుట్టగా డిశెంబర్ 25న అతనికి T-Mass (Tammuz-Mass) అను పేరుతో పండుగ జరుపమొదలిడిరి. అంతకు ముందు ఇది యూలీ పండుగ తరువాత ఇదే పండుగ X-Mass. అటుతరువాత రోమన్ కథోలిక్ మత గరువులు ద్వారా XT-Mass (Christ-Mass) క్రిస్టమస్‌గా అవతారమెత్తింది.

"సిరి" అనే ఒకామె ఇచ్చిన చరిత్ర సారాంశంలో యూరఫ్ వాళ్ళు తమవైన ఆచారాలను, సాంప్రదాయాలను క్రైస్తవ్యంలో కలిపేసారు. విగ్రహారాధికులైన/అన్యులైన సూర్యదేవుని పండుగను యేసు పుట్టుకకు మెలిపెట్టి ఆచరిస్తున్నారు.

**దీపాలు, కొవ్వొత్తులు :-** ధీర్ సాంప్రదాయంలో ఇవి సూర్యునికి గుర్తు.

**క్రిస్మస్ తాత :-** 5వ శతాబ్దానికి చెందిన సన్యాసి నిలోలాస్ డచ్ దేశస్థుడు. ఇతనికి పిల్లలంటే ఇష్టం. పేద పిల్లలకు బహుమతులు ఇచ్చేవాడు. ఈయనకు సెయింట్ నికోలాస్ అని పేరు. డచ్ భాషలో దీనిని సాంట్ నిక్లాస్ అని ఉచ్చరిస్తారు. అదే "శాంతాక్లాజ్" గా మారిపోయింది.

**క్రిస్టమస్ ట్రీ:-** ఇది జర్మనీలో పుట్టిన ఆచారం 8–9 శతాబ్దాలలో సెయింట్ బొనిఫెస్ అనే క్రైస్తవ సన్యాసి ఫిర్ చెట్టుకొమ్మలతో "క్రిస్మస్ చెట్టు" మొట్టమొదటిసారిగా తయారుచేసాడు. భూతప్రేతాలు రాకుండా పచ్చనిచెట్లతో అలంకరించుకొనే ఆచారం యూరఫ్‌లో ఉంది.

**గ్రీటింగ్ కార్డు :-** 1843లో జాన్ కాలకట్ హూర్లే అనే ఇంగ్లీష్ చిత్రకారుడు మొట్టమొదటిసారిగా క్రిస్టమస్ కార్డు తయారుచేసాడు. ఆ సంవత్సరము వెయ్యికార్డులు మాత్రమే లండన్‌లో అమ్ముదయ్యాయి.




**1843లో జాన్ కాల్‌కట్ హార్లే తయారుచేసిన మొట్టమొదటి క్రిస్మస్ మరియు నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డు**

In 1843 an edition of 1,000 of these Christmas cards was placed on sale in London. They were printed in lithography by Jobbins of Warwick Court, Holborn, London, and hand-colored by a professional "colourer" named Mason.

The sending of greeting cards at Christmas began in the Victorian era. Although wood engravers produced prints with religious themes in the European Middle Ages, the first commercial Christmas and New Year's card is believed to have been designed and printed in London, England in 1843 an edition of 1,000 of these Christmas cards was placed on sale in London. They were printed in lithography by Jobbins of Warwick Court, Holborn, and hand-colored by a professional "colourer" named Mason.

John Callcott Horsley (born 1817-died 1903), a British narrative painter and a Royal Academician, designed the very first Christmas and New Year's card at the request of his friend Sir Henry Cole (the first director of the Victoria and Albert Museum). Cole suggested the idea of a specially designed form of greeting to send to friends at Christmas. In 1843 an edition of 1,000 of these Christmas cards were printed and placed on sale in London. They were printed in lithography by Jobbins of warwick Court, Holborn, London, and hand-colored by a professional "colourer" named Mason The cards were published under Sir Henry Cole's nom de guerre, "Felix Summerly"-by his friend Joseph Cundall, of New Bond Street.

**కారల్స్ :-** యివి ప్రాచీన గ్రీకు నాట్యం కోరాలిస్‌లో నుండి పుట్టింది. ఫ్రెంచి వారు వేణు వాద్యాన్ని తీసేసి పాటను బోధించారు. అవే కీర్తనలు (కారల్స్)గా ప్రచారంలోకి వచ్చాయి.

**నక్షత్రం :-** కూడా అన్యఆచారాలలో ఒకటి. ఇది సూర్యదేవుని జన్మదినం (వాటిలస్ ఇన్ విక్టీ) ఇది చరిత్ర చెపుతున్న సాక్ష్యం.

ఇక క్రైస్తవ బోధకుల అబద్దాలంటారా? లూసీఫర్‌గాడ్ని మించిపోయారు. ఆది అపోస్తులుల అనంతరం అనేకమంది అబద్ధ బోధకులు (మత్తయి 24:11, 1 యోహాను 4:1) బయలుదేరి అనేకమందిని (మత్తయి 7:13) మోసపర్చుచూ నాశనమునకు నడుపుచున్నారు. ఈ అనేకలు ఒకానొక దినమున మేము నీ నామంలో ప్రార్థించలేదా? నీ నామంలో దయ్యములను వెళ్ళగొట్టలేదా, మేము నీ ప్రజలమే గదా అని అంటారు. అయితే పరమతండ్రి అంటున్నాడు–**"అక్రమము చేయువారలారా మీరెవరో నేనెన్నడును ఎరుగునని"** వారితో చెప్పును. ఎందుకంటే క్రమము కానిదానిని వెంబడించువారు పరలోకం చేరరు. మత్తయి 7:21,22,23 అవి గ్రీటింగ్ కార్డులు కాదు వాక్యం తెలియకుండా చీట్ చేస్తున్న చీటింగ్ కార్డులు. క్రిస్టమస్ క్యాసెట్లు "ఏమి తెచ్చావు క్రిస్మస్ తాతా?' బైబిల్లో ఎక్కడున్నాడో ఈ తాతను కాస్త చూపించమని ఆ రచయితను అడగండి. చర్చిల్లోను, క్యాసెట్లలోను, రేడియోల్లోను టి.విల్లోను, ప్రతికల్లోను ఎలా మోసం చేస్తూ ప్రసంగాలు చేస్తున్నారో ప్రజలే తెల్సుకోవాలి. లోలోపల ఐక్యత లేకపోయినా **"ఐక్యక్రిస్మస్"**కి మాత్రం వీరి ఐక్యత చూస్తుంటే మెస్సీయను మ్రానుకెక్కించండి అని ఏక కంఠంతో కేకలు వేసిన వారి ఐక్యత వలె ఉంటుంది. తప్పుడు పనులు చేయడానికి ఉన్నంత ఐక్యత మంచికిలేదు. తప్పుడు ప్రచారానికి జనం ఎక్కువే ఉంటారు. (యిర్మీయా 20:10) మెస్సీయ 33$^{1/2}$ సం॥లు ఈ లోకంలో జీవించాడనీ, 3$^{1/2}$ సం॥లు సేవ చేసాడని చెపుతారు గదా? మరి డిశెంబర్ 25న పుడితే ఆయన మరణం వీరి బోధ ప్రకారం 6 నెలల తర్వాత అయిన జూన్ 25న వీరికి గుడ్‌ఫ్రైడే రావాలి గదా! మీ చరిత్రలో ఎప్పుడైనా వచ్చిందా? అక్కడా మోసమే, అదీ మోసమే. గుడ్‌ఫ్రైడే ఈస్టర్–సన్‌డే మోసాన్ని కూడా మీరు గుర్తించాలి. ఇక సంస్థానాధిపతులు, రెవరెండ్లు, బిషప్పులు, డాక్టర్లు, సూపర్‌వైజర్లు, పాస్టర్లు, సువార్తికులు వీరి బోధలు వింటుంటే భలే హాస్యాస్పదంగా ఉంటాయి. "గొఱ్ఱెల కాపరులు మంట కాచుకుంటున్నారట, అది చలికాలమట, పశువులశాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందట" మరి ఎక్కడ ఉన్నాయో ఈ ఘోరమైన అబద్ధములు? ఏ బైబిలులో చదివారో ఈ పచ్చి అబద్దాలు?

1. మంట కాచుకుంటున్నారా? మంద కాచుకుంటున్నారా? లూకా 2:8
2. చలికాలమా? ఎక్కడుంది ఈ మాట బైబిల్లో? రిఫరెన్సు చూపించండి (అసలు చలికాలం, చలిమంట మార్కు 14:67, లూకా 22:55, యోహాను 18:18లో ఉంది అది 6నెలల తరువాతైన నీసాను మాసం (మార్చి ఏప్రిల్) నెలల మధ్యలో వస్తుంది.
3. పశువులశాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందా? లూకా 2:6,7లో అలాగే వ్రాసివుందా?

**అయితే మరి మెస్సీయ ఎప్పుడు పుట్టాడు అంటారా! చాలా సింపుల్.**

పస్కా పశువునకు సాదృశ్యమైన మెస్సీయ (1కొరింథీ 5:7) బైబిలు మొదటి నెలయైన నీసాన్/అబీబ్ 14వ తేదిన చనిపోయాడు. ఇక్కడనుండి 6నెలల క్రిందికి వెళితే అదే ఆయన జననం. ఆయన మరణదినం బైబిలు మొదటి నెలయైన నీసాన్ 14వ తేదీ. ఆయన ఈ భూలోకంలో జీవించిన కాలం 331/2 సం॥లు అంటే ఆయన మరణానికి–జననానికి 6నెలల వ్యత్యాసం ఖచ్చితంగా ఉంటుంది. ఆ లెక్కప్రకారం నీసాన్ 14న ఆయన చనిపోతే ఏతానీమ్ 15వ తారీఖున ఆయన జన్మదినమవుతుంది. అది బైబిలు నెలల ప్రకారం ఏతనీమ్‌అనే ఏడవ నెల 15వ తేదీ ఆయన జన్మదినం. అదే పర్ణశాలల పండుగ మొదటిదినం.

| | | | |
|---|---|---|---|
| 1వ నెల | నీసాన్ 14 | ఎస్తేరు 3:7 | మరణం |
| 2వ నెల | జీఫ్ | 1రాజులు 6:1 | |
| 3వ నెల | నీవాన్ | ఎస్తేరు 8:9 | |
| 4వ నెల | తమ్మూజ్ | జెకర్యా 8:19 | 6 నెలల గ్యాప్ |
| 5వ నెల | అవ్ | యిర్మీయా 52:12 | |
| 6వ నెల | ఏలూల్ | నెహెమ్యా 6:15 | |
| 7వ నెల | ఏతనీమ్ 15 | 1రాజులు 8:2 | జననము |

ఏతనీమనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్–అక్టోబర్ నెలలో వస్తుంది. ఎపుడూ డిశెంబర్‌లో రాదు. మోసపోకుడు. యావె వెక్కిరింపబడదు. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే ఆ పంటనే కోయును. గలతీ 6:7 అబద్ధబోధకుల క్రిస్మస్ నుండి బయటకు రండి. వారి పాపంలో పాలిభాగస్తులు కాకుడి.

# యషువ మెస్సీయ జన్మదినం

డిశెంబరు 25న మెస్సీయ పుట్టలేదనే సంగతి క్రిస్ట్మస్ గురించి బోధించేవారికి, ఆచరించేవారికి తెలుసు బైబిలు వాక్యాధారములు ఏమీలేవు. ఇది కేవలం రోమన్ కథోలిక్కులు గుడ్డిగా ప్రవేశపెట్టినదే గాని, చారిత్రాత్మక బుజువులుగాని వాక్యాధారములుగాని లేవు. గనుక డిశెంబర్ 25 అనునది 100% సాతాను బోధ. ఇది సాతాను బోధకుల ఆచార సంప్రదాయం మాత్రమే. ఆది అపోస్తలులకు క్రిస్మస్ పండుగ తెలియదు. వారు చేయలేదు.

అయితే బైబిల్లో ఆయన జననమునకు ఆధారములు ఉన్నవి దయతో క్రింది భాగములోని పటమును జాగ్రత్తగా పరిశీలించమనవి చేయుచున్నాను. బాప్తీస్మమిచ్చు యోహాను, యషువ మెస్సీయ యొక్క జననములు ఎలా ముడిపడియున్నవో, అది ఎలా వేద సమ్మతమో గ్రహించగోరుచున్నాము.

జెకర్యా **"అబీయా"** తరగతికి చెంది యాజక క్రమము జరిగించుచుండగా యావె దూత వచ్చి అతనితో మాట్లాడినట్లుగా మనం లూకా 1:5-23 నందు చదవగలము.

రాజైన దావీదు యాజకులను 24 తరగతులుగా విభజించినట్లు 1 దిన 24:7-18 బుజువుపర్చుచున్నది. అందులో **అబీయా** తరగతి ఎనిమిదవ పక్షమునకు వచ్చుచున్నది అంటే ఈ జెకర్యా యూదుల నాల్గవ నెలయైన తమ్మూజ్ 16వ తేదీ నుండి 29వ తేదీ వరకు అతను తన యాజకత్వం జరిగించవలసియున్నాడు. జరిగించుచున్న సందర్భములోనే యావె దూత యోహాను యొక్క జననమును గూర్చి తెలిపినాడు.

తన యాజకత్వం ముగించుకొని అవ్ అను ఐదవ మాసము 1వ తేదీకి ఇల్లు చేరినాడు. లూకా 1:23 అదే రోజు తన భార్యయైన ఎలిసబెతు గర్భము ధరించి అయిదు నెలల ఇతరులకు కంటపడకుండెను. లూకా 1:24,25 ఎలీసబెతుకు ఆరవ నెల సమయంలో కన్య మరియకు మెస్సీయ జననవార్త జననవార్త గబ్రియేలను యావె దూత ద్వారా తెలుపబడెను. లూకా 1:26-38 వైద్య శాస్త్ర రీత్యా మగశిశువు 280 దినములకు జన్మించును వీరి నెలల తారతమ్యమును సమయమును గమనించండి.

## ఎలిసబెతు

| | | | |
|---|---|---|---|
| 1. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 2. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 3. | 7వ నెల | ఏతనీమ్ | 30 దినములు |
| 4. | 8వ నెల | బూల్ | 29 దినములు |
| 5. | 9వ నెల | కిస్లేవ్ | 30 దినములు |
| 6. | 10వ నెల | టెబేత్ | 29 దినములు |
| 7. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 8. | 12వ నెల | అదార్ | 29 దినములు |
| 9. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 10. | 2వ నెల | జీవ్ | 14 దినములు |
| | | | 280 దినములు |

బాప్తీస్మమిచ్చే యోహాను బైబిలు క్యాలెండర్ ప్రకారం 2వ నెలయైన జీవ్ (ఏప్రిల్-మే) 14వ తేదీన జన్మించాడు.

## కన్య మరియ

| | | | |
|---|---|---|---|
| 1. | 10వ నెల | టేబేత్ | 29 దినములు |
| 2. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 3. | 12వ నెల | అదార్ | 29 దినములు |
| 4. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 5. | 2వ నెల | జీవ్ | 29 దినములు |
| 6. | 3వ నెల | సీవాన్ | 30 దినములు |
| 7. | 4వ నెల | తమ్మూజ్ | 29 దినములు |
| 8. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 9. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 10. | 7వ నెల | ఏతనీమ్ | 15 దినములు |
| | | | 280 దిములు |

యషువ మెస్సీయ బైబిలు క్యాలెండర్ ప్రకారం ఏడవ నెలయైన ఏతానీమ్ (సెప్టెంబర్-అక్టోబర్) 15వ తేదీన జన్మించాడు.

**ఏతనీమ్ అనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వస్తుంది. ఎన్నడూ డిశెంబర్‌లో రాదు. గనుక డిశెంబరు 25న మెస్సీయ పుట్టలేదని వాక్యము చెప్పుచున్న నగ్న సత్యము. మీకు వాక్యం కావాలా? సాతాను ఆచారం కావాలా? మీరే నిర్ణయించుకోండి.**

## యషువ మెస్సీయ జననము తెలుపు పట్టీ, ఇంగ్లీష్ నెలలు, తెలుగు నెలలుకి సరిపోవు హెబ్రీ నెలలు (బైబిల్ నెలలు)

| మార్చి-ఏప్రిల్ | ఏప్రిల్-మే | మే-జూన్ | జూన్-జూలై | జూలై-అగస్ట్ | అగస్ట్-సెప్టెంబర్ | సెప్టెంబర్-అక్టోబర్ | అక్టోబర్-నవంబర్ | నవంబర్-డిశెంబర్ | డిశెంబర్-జనవరి | జనవరి-ఫిబ్రవరి | ఫిబ్రవరి-మార్చి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **చైత్రము** | **వైశాఖము** | **జ్యేష్ఠము** | **ఆషాడము** | **శ్రావణము** | **భాద్రపదము** | **ఆశ్వయుజము** | **కార్తీకము** | **మార్గశిరము** | **పుష్యము** | **మాఘము** | **ఫాల్గుణము** |
| 1వ నెల 30 1దిన॥27:2 | 2వ నెల 29 1దిన॥27:4 | 3వ నెల 30 1దిన॥27:5 | 4వ నెల 29 1దిన॥27:7 | 5వ నెల 30 1దిన॥27:8 | 6వ నెల 29 1దిన॥27:9 | 7వ నెల 30 1దిన॥27:10 | 8వ నెల 29 1దిన॥27:11 | 9వ నెల 30 1దిన॥27:12 | 10వ నెల 29 1దిన॥27:13 | 11వ నెల 30 1దిన॥27:14 | 1వ నెల 29 1దిన॥27:15 |
| **నీసాన్** ఎస్తేరు3:7 | **జీవ్** 1రాజులు 6:1 | **సీవాన్** ఎస్తేరు 8:9 | **తమ్మూజ్** జెకర్యా 8:19 | **అవ్** ఎజ్రా 7:9 | **ఏలూల్** నెహెమ్యా 6:15 | **ఏతనీమ్** 1రాజులు 8:2 | **బూల్** 1రాజులు 6:38 | **కిస్లేవ్** నెహెమ్యా1:1 | **టెబేత్** ఎస్తేరు16 | **శెబాట్** ఎస్తేరు 1:7 | **అదార్** ఎస్తేరు 3:7 |

**రాజైన దావీదు ద్వారా సంవత్సరమునకు 24 తరగతులుగా విభజించబడిన యాజకులు వారి పక్షకాలములు 1 దినవృత్తాంతములు 24:7 - 18**

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యెహోయారీబు | యెదాయా | హారీము | శెయొరీము | మల్కీయా | మీయామిను | హక్కోజు | **అబీయా** | యేషూవ | షెకన్యా | ఎల్యాషీబు | యాకీము | హుప్పా | యెషెబాబు | బిల్గా | ఇమ్మేరు | హెజీరు | హప్పిస్సేసు | పెతహయాకు | యెహెజ్కేలు | యాకీను | గామూలు | దెలాయ్యా | మయజ్యా |
| 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 |

| 1-2 | 3-4 | 5-6 | 7-8 | 9-10 | 11-12 | 13-14 | 15-16 | 17-18 | 19-20 | 21-22 | 23-24 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | లూకా 1:5 లూకా 1:8 | ఎలీసబెతుకు మొదటి నెల | ఎలీసబెతుకు రెండవ నెల | ఎలీసబెతుకు మూడవ నెల | ఎలీసబెతుకు నాలుగవ నెల | ఎలీసబెతుకు ఐదవ నెల | ఎలీసబెతుకు ఆరవ నెల | ఎలీసబెతుకు ఏడవ నెల | ఎలీసబెతుకు ఎనిమిదవ నెల |
| ఎలీసబెతుకు తొమ్మిదవ నెల | ఎలీసబెతుకు పదియవనెల 14వ తేదీకి 280 రోజులు | | | | | | | | కన్యమరియకు మొదటి నెల | కన్యమరియకు రెండవ నెల | కన్యమరియకు మూడవ నెల |
| కన్యమరియకు నాల్గవ నెల | కన్యమరియకు ఐదవ నెల | కన్యమరియకు ఆరవ నెల | కన్యమరియకు ఏడవ నెల | కన్యమరియకు ఎనిమిదవ నెల | కన్యమరియకు తొమ్మిదవ నెల | కన్యమరియకు పదవ నెల 15వ తేదీకి 280 రోజులు | | | | | |

Designed by :
Bro. Isaac E. Kusuma

**ఎలీసబెతు అవ్ అనే ఐదవ నెలలో గర్భం ధరించి జీవ్ అనే రెండవ నెల 14వ తేదీకి 280 రోజులు పూర్తి చేసుకుని బాప్తీమిచ్చే యోహానుకు జన్మనిచ్చింది.**
**కన్య మరియ టెబేతు అనే పదవ నెలలో గర్భం ధరించి ఏతనీము/టిష్రి అనే 15వ తేదీకి 280 రోజులు పూర్తిచేసుకుని లోకరక్షకుడైన యషువ మెస్సీయకు జన్మనిచ్చింది**

# యషువ మెస్సీయ, ఆయన శిష్యుల కాలంలో (మొదటి శతాబ్దంలో) ఆదివారం సంఘాలు ఎక్కడ?

క్రైస్తవ బోధకులు చెప్పే ఘోరమైన అబద్ధములు ఏమంటే **– ఆదివారం పునరుత్థాన దినమని, – ఆదివారం ప్రభురాత్రి భోజనమని, –ఆదివారం చందా ప్రోగుచేయుదినమని** చెపుతున్నారు. అయితే ఈ మాటలన్నీ పచ్చి అబద్ధములని వాక్యం బుజువు చేయుచున్నది. క్రొత్తనిబంధనలో ఆదివారం అనే మాట ఎనిమిదిసార్లు మాత్రమే వ్రాయబడినది. ఇంగ్లిష్‌లో అయితే "The first day of the week" వారములోని మొదటి దినము అని వ్రాయబడినది. ఆదివారము అను మాట 1) మత్తయి 28:1, 2) మార్కు 16:2, 3) మార్కు 16:9, 4) లూకా 24:1, 5) యోహాను 20:1, 6) యోహాను 20:19, 7) అ॥కార్య 20:7, 8) 1కొరింథీ 16:2 లో మాత్రమే కనిపించును. ఈ వాక్యములు ఆదివారం ఆరాధనను చేసినట్లు గాని లేక చేయమన్నట్లుగా గాని మనకు బుజువు చేయుటలేదు. అపోస్తలులందరూ యావె నియామకకాలములను బట్టి (లేవీ 23వ అధ్యాయము, యోబు 24:1, యెహెజ్కేలు 46:1, 3, 9) మాత్రమే వారు క్రొత్తనిబంధనలో ఆరాధనలు చేసినారు. అటులనే పండుగలను ఆచరించారు. నిజమైన విశ్వాసికి యషువ మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించిన విధానములు మాత్రమే సమ్మతింపదగినవి. ఆ వివరణలు ఇప్పుడు చూద్దామా! సమాజమందిరములు ఎల్లప్పుడు విశ్రాంతిదినముననే తెరువబడును యెహెజ్కేలు 46:1 అందువలననే మెస్సీయ, అపోస్తలులు సమాజమందిరములలో బోధించెను.

## యషువ మెస్సీయ వాడుక (లూకా 4:16, 1పేతురు 2:21)

| యషువ మెస్సీయు షబ్బాత్ (విశ్రాంతిదినం) శనివారమున బోధించుట | | | | ఆదివారం |
|---|---|---|---|---|
| 1. | **మత్తయి 4:23** | : | యషువ వారి **సమాజమందిరములలో బోధించుచూ** (ఎలోహీం) రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచూ, ప్రజలలోని ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచూ గలిలయయందంతట సంచరించెను | ? |
| 2. | **మత్తయి 9:35** | : | యషువ వారి **సమాజమందిరములలో బోధించుచూ** రాజ్యసువార్త ప్రకటించుచూ, ప్రతివిధమైన రోగమును, ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుచూ, సమస్త పట్టణములయందును, గ్రామములయందును సంచారము చేసెను | ? |
| 3. | **మత్తయి 12:8** | : | కాగా మనుష్యకుమారుడు **విశ్రాంతిదినమునకు** సర్వాధికారియై యున్నాడు | ? |
| 4. | **మత్తయి 12:9** | : | ఆయన అక్కడ నుండి వెళ్లి వారి **సమాజమందిరములో** ప్రవేశించినప్పుడు | ? |
| 5. | **మత్తయి 13:53** | : | యషువ ఈ ఉపమానములు చెప్పి చాలించిన తరువాత, ఆయన అక్కడ నుండి వెళ్ళి స్వదేశమునకు వచ్చి, **సమాజమందిరములలో** వారికి బోధించుచుండెను. | ? |
| 6. | **మత్తయి 24:20** | : | అప్పుడు మహాశ్రమ కలుగును గనుక మీరు పారిపోవుట చలికాలమందైనను **విశ్రాంతిదినమందైనను** సంభవింపకుండవలెనని ప్రార్థించుడి | ? |
| 7. | **మార్కు 1:21** | : | అంతట వారు కపెర్నహూములోనికి వెళ్ళిరి. వెంటనే ఆయన **విశ్రాంతిదినమున సమాజమందిరములోనికి** పోయి బోధించెను. | ? |
| 8. | **మార్కు 1:39** | : | ఆయన గలిలయందంతట వారి **సమాజమందిరములలో** ప్రకటించుచూ దయ్యములను వెళ్ళగొట్టుచూ నుండెను | ? |
| 9. | **మార్కు 2:28** | : | అందువలన మనుష్యకుమారుడు **విశ్రాంతిదినమునకును** సర్వాధికారియై యున్నాడని వారితో చెప్పెను | ? |
| 10. | **మార్కు 3:1** | : | **సమాజమందిరములో** ఆయన మరల ప్రవేశింపగా అక్కడ ఊచ చెయ్యిగలవాడు ఒకడుండెను | ? |
| 11. | **మార్కు 6:2** | : | **విశ్రాంతిదినము వచ్చినప్పుడు ఆయన సమాజమందిరములో** బోధింపనారంభించెను | ? |
| 12. | **లూకా 4:15** | : | ఆయన అందరిచేత ఘనతనొంది, వారి **సమాజమందిరములలో** బోధించుచూ వచ్చెను | ? |
| 13. | **లూకా 4:16** | : | తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. **తన వాడుక చొప్పున విశ్రాంతిదినమందు సమాజమందిరములోనికి** వెళ్లి, చదువుటకై నిలుచుండగా ప్రవక్తయైన యెషయా గ్రంథము ఆయన చేతికియ్యబడెను | ? |
| 14. | **లూకా 4:31** | : | అప్పుడాయన గలిలయలోని కపెర్నహూము పట్టణమునకు వచ్చి, **విశ్రాంతిదినమున** వారికి బోధించుచుండెను | ? |
| 15. | **లూకా 4:44** | : | తరువాత ఆయన యూదయ **సమాజమందిరములో** ప్రకటించుచుండెను | ? |
| 16. | **లూకా 6:5** | : | కాగా – మనుష్యకుమారుడు **విశ్రాంతిదినమునకును** యజమానుడని వారితో చెప్పెను | ? |
| 17. | **లూకా 6:6** | : | మరియొక **విశ్రాంతిదినమున** ఆయన సమాజమందిరములోనికి వెళ్ళి బోధించుచున్నప్పుడు | ? |
| 18. | **లూకా 13:10** | : | **విశ్రాంతిదినమున** ఆయన యొక **సమాజమందిరములో** బోధించుచున్నప్పుడు పదునెనిమిది యేండ్లనుండి బలహీనపరచు దయ్యము పట్టిన స్త్రీ అచ్చట నుండెను | ? |
| 19. | **యోహాను 6:59** | : | ఆయన కపెర్నహూములో బోధించుచూ **సమాజమందిరములో** ఈ మాటలు చెప్పెను | ? |
| 20. | **యోహాను 9:14** | : | యషువ బురదచేసి వాని కన్నులు తెరచిన దినము **విశ్రాంతిదినము** | ? |
| 21. | **యోహాను 18:20** | : | యషువ – నేను బాహాటముగా లోకము యెదుట మాటలాడితిని. యూదులందరూ కూడివచ్చు **సమాజమందిరములోను దేవాలయములోను** ఎల్లపుడును బోధించితిని. రహస్యముగా నేనేమియూ మటలాడలేదు | ? |

**యషువ మెస్సీయ ఎప్పుడు చనిపోయాడు? ఎప్పుడు లేచాడు?**

యషువ మెస్సీయ పస్కా పశువుగా (1కొరింథీ 5:7) బైబిలు క్యాలెండరు ప్రకారం బైబిలు మొదటి నెలయైన నీసాన్/అబీబ్ 14వ తారీఖున చనిపోవాల్సిఉంది (లేవీ 23:5, సంఖ్యా 28:16) నీసాన్ 14వ తారీఖు పస్కా సిద్దపరచు దినమైయున్నది. అదే రోజు ఆయన మ్రానుపై మరణించియున్నాడు. నీసాన్ 15వ తారీఖు పులియని రొట్టెల పండుగ మొదటి దినము (మత్తయి 27:62, మార్కు 15:42, లూకా 23:54, యోహాను 19:31) దానినే హెబ్రీభాషలో ఖోదేష్ మిక్రా (పరిశుద్ద సమాజపుదినము/పండుగ విశ్రాంతిదినము) అని అంటారు. యోనా ప్రవచనం ప్రకారం (యోనా 1:17 & మత్తయి 12:39,40) ఆయన సమాధిలో మూడు రాత్రుళ్ళు, మూడు పగళ్ళు ఉండవలసి ఉన్నది. అంటే 72 గంటలు ఆయన సమాధిలో ఉండవలసిఉన్నది. ఆ ప్రకారంగా ఆయన 3 రాత్రుళ్ళు 3 పగళ్ళు భూగర్భంలో ఉండి నీసాన్ 17వ తారీఖు అంత్యదినమున ఆయన లేచియున్నాడు. కనుక ఆయన చనిపోయినది నీసాన్ 14, ఆయన పునరుత్థానుడైనది నీసాన్ 17. ఆదివారం కాదు.

చరిత్రకారులు యషువ మెస్సీయ జననమును బి.సి 04 (పర్ణశాలల పండుగలో) నిర్ణయించుట జరిగినది. ఆయన మరణము ఎ.డి 31లో (పస్కాపండుగ) జరిగినది. అక్కడికి ఆయన $33^{1/2}$ సంవత్సరములు ఈ భూలోకమందు జీవించి $3^{1/2}$ సం॥రాలు మాత్రమే ఆయన సేవ చేయడం జరిగినది. పస్కాలో ఆయన చనిపోయిన తరువాత ఆ సంవత్సరం నీసాన్ 17వ తారీఖు వారపు విశ్రాంతిదినమైయున్నది లూకా 23:56. పస్కానుండి వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ) వరకు 7 విశ్రాంతిదినములు లెక్కింపవలసియున్నది లేవీ 23:15,21. ఇప్పుడు ఆ క్యాలెండర్‌ను పరిశీలించండి.

| 1వ దినము ఆదివారము | 2వ దినము సోమవారము | 3వ దినము మంగళవారము | 4వ దినము బుధవారము | 5వ దినము గురువారము | 6వ దినము శుక్రవారము | 7వ దినము శనివారము | |
|---|---|---|---|---|---|---|---|
| | | | నీసాన్ 14 **మరణించుట** | నీసాన్ 15 | నీసాన్ 16 | నీసాన్ 17 **లేచుట** | |
| నీసాన్ 18 1 | నీసాన్ 19 2 | నీసాన్ 20 3 | నీసాన్ 21 4 | నీసాన్ 22 5 | నీసాన్ 23 6 | నీసాన్ 24 7 | **1.వి||** |
| నీసాన్ 25 8 | నీసాన్ 26 9 | నీసాన్ 27 10 | నీసాన్ 28 11 | నీసాన్ 29 12 | నీసాన్ 30 13 | జీవ్ 1 14 | **2.వి||** |
| జీవ్ 2 15 | జీవ్ 3 16 | జీవ్ 4 17 | జీవ్ 5 18 | జీవ్ 6 19 | జీవ్ 7 20 | జీవ్ 8 21 | **3.వి||** |
| జీవ్ 9 22 | జీవ్ 10 23 | జీవ్ 11 24 | జీవ్ 12 25 | జీవ్ 13 26 | జీవ్ 14 27 | జీవ్ 15 28 | **4.వి||** |
| జీవ్ 16 29 | జీవ్ 17 30 | జీవ్ 18 31 | జీవ్ 19 32 | జీవ్ 20 33 | జీవ్ 21 34 | జీవ్ 22 35 | **5.వి||** |
| జీవ్ 23 36 | జీవ్ 24 37 | జీవ్ 25 38 | జీవ్ 26 39 | జీవ్ 27 40 | జీవ్ 28 41 | జీవ్ 29 42 | **6.వి||** |
| సీవాన్ 1 43 | సీవాన్ 2 44 | సీవాన్ 3 45 | సీవాన్ 4 46 | సీవాన్ 5 47 | సీవాన్ 6 48 | సీవాన్ 7 49 | **7.వి||** |
| **సీవాన్ 8 50 పెంతెకోస్తు** | | | | | | | |

?

| | | | | ఆదివారం |
|---|---|---|---|---|
| 22. | **లూకా 23:56** | : | యషువ మెస్సీయ మరణానంతరము నీసాన్ 17వ తారీఖు (లూకా 23:56) విశ్రాంతిదినము నాచరించిరి | |
| 23. | **నీసాన్ 24** | : | విశ్రాంతిదినము ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది మొదటిది.) | ? |
| 24. | **జీవ్ 1** | : | విశ్రాంతిదినమును ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములో ఇది రెండవది.) | ? |
| 25. | **జీవ్ 8** | : | విశ్రాంతిదినమును ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది మూడవది.) | ? |
| 26. | **జీవ్ 15** | : | విశ్రాంతిదినమును ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది నాలుగవది.) | ? |
| 27. | **జీవ్ 22** | : | విశ్రాంతిదినమును ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది ఐదవది.) | ? |
| 28. | **జీవ్ 29** | : | విశ్రాంతిదినమును ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది ఆరవది.) | ? |
| 29. | **సీవాన్ 7** | : | విశ్రాంతిదినమును ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో ఇది ఏడవది.) | ? |
| 30. | **అ॥కార్య 2:1** | : | వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ) సీవాన్ 8 | ? |
| 31. | **అ॥కార్య 3:1** | : | యెరూషలేములోని శృంగారమను యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 32. | **అ॥కార్య 8:1** | : | యెరూషలేములోని యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 33. | **అ॥కార్య 8:27** | : | నపుంసకుడు యరూషలేమునకు ఆరాధించుటకు వచ్చిన యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 34. | **అ॥కార్య 9:2,20** | : | దమస్కులోని యషువ మెస్సీయ సమాజమందిరములు | ? |
| 35. | **అ॥కార్య 9:28** | : | యెరూషలేములోని యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 36. | **అ॥కార్య 9:31** | : | యూదయ గలిలయ సమరయ సమాజములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |

| | | | | |
|---|---|---|---|---|
| 37. | అ॥కార్య 11:22 | : | యెరూషలేములోని సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ఆదివారం |
| 38. | అ॥కార్య 13:1 | : | సిరియా దేశములోని అంతియొకయ సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 39. | అ॥కార్య 13:5 | : | కుప్రలోని సలామి సమాజమందిరము సలామిలో ఉండగా యూదుల సమాజమందిరములలో ఎలోహీం వాక్యము ప్రచురించుచుండిరి | ? |
| 40. | అ॥కార్య 13:14 | : | అప్పుడు వారు పెర్గె నుండి బయలుదేరి పిసిదియలోనున్న అంతియొకయకు వచ్చి విశ్రాంతిదినమందు సమాజమందిరములలోనికి వెళ్ళి కూర్చుండిరి | ? |
| 41. | అ॥కార్య 13:27 | : | యెరూషలేములోని కాపురముండువారును, వారి అధికారులును అయినను ప్రతివిశ్రాంతిదినమున చదవబడుచున్న ప్రవక్తల వచనములనెనను గ్రహింపక | ? |
| 42. | అ॥కార్య 13:42 | : | వారు సమాజమందిరములోనుండి వెళ్ళుచుండగా ఈ మాటలను మరుసటి విశ్రాంతిదినమున చెప్పవలెనని (అన్య)జనులు వేడుకొనిరి (See in English) | ? |
| 43. | అ॥కార్య 13:44 | : | మరుసటి విశ్రాంతిదినమున దాదాపుగా ఆ పట్టణమంతయు ఎలోహీం వాక్యమును వినుటకు కూడివచ్చెను | ? |
| 44. | అ॥కార్య 14:21 | : | ఈకొనియలో జరిగినదేమనగా, వారు కూడి యూదుల సమాజమందిరములో ప్రవేశించి, తేటగా బోధించినందున అనేకులు యూదులును గ్రీసు దేశస్థులును విశ్వసించిరి | ? |
| 45. | అ॥కార్య 14:23 | : | లుస్త్ర, దెర్బె, ఈకొనియ సమాజమందిరములో (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 46. | అ॥కార్య 14:25 | : | పెర్గెలో వాక్యము బోధించి అత్తాలియాకు దిగివెళ్ళిరి (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 47. | అ॥కార్య 14:27 | : | అంతియొకయ సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 48. | అ॥కార్య 15:3 | : | అంతియొకయ సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 49. | అ॥కార్య 15:4 | : | యెరూషలేములోని సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 50. | అ॥కార్య 15:21 | : | సమాజమందిరములలో ప్రతి విశ్రాంతిదినమున మోషే లేఖనములు చదువుటవలన మునుపటి తరములనుండి అతని నియమును ప్రకటించువారు ప్రతిపట్టణములో ఉన్నారని చెప్పెను | ? |
| 51. | అ॥కార్య 15:22 | : | యెరూషలేములోని సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 52. | అ॥కార్య 15:23 | : | అంతియొకయ, సిరియా, కిలికియ సమాజములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 53. | అ॥కార్య 16:5 | : | సమాజములు విశ్వాసమందు స్థిరపడి అనుదినము లెక్కకు విస్తరించుచుండెను | ? |
| 54. | అ॥కార్య 16:13 | : | పిలిప్పీ సమాజమందిరము విశ్రాంతిదినమున గవిని దాటి నదీతీరమున ప్రార్థన జరుగుననుకొని అక్కడకు వచ్చి కూర్చుండి, కూడివచ్చిన స్త్రీలతో మాటలాడుచుంటిమి | ? |
| 55. | అ॥కార్య 17:1 | : | వారు అంఫిపొలి, అపొలోనియ పట్టణముల మీదుగా వెళ్ళి థెస్సలోనీకకు వచ్చిరి. అక్కడ యూదుల సమాజమందిరమొకటి యుండెను | ? |
| 56. | అ॥కార్య 17:2 | : | గనుక సౌలు తన వాడుకచొప్పున సమాజపువారి యొద్దకు వెళ్ళి.... మూడు విశ్రాంతిదినములు తర్కించుచుండెను | ? |
| 57. | అ॥కార్య 17:10 | : | వెంటనే సహూదరులు రాత్రివేళ సౌలును సీలను బెరయకు పంపించిరి. వారు వచ్చి యూదుల సమాజమందిరములో ప్రవేశించిరి | ? |
| 58. | అ॥కార్య 17:17 | : | కాబట్టి సమాజమందిరములలో యూదులతోను భక్తిపరులైన వారితోను ప్రతిదినమున సంతవీధిలో తన్ను కలిసికొనువారితోను తర్కించుచు వచ్చెను | ? |
| 59. | అ॥కార్య 18:4 | : | ఏథెన్సులోని కొరింథి సమాజము అతడు ప్రతి విశ్రాంతిదినమున సమాజమందిరములో తర్కించుచూ యూదులను, గ్రీసుదేశస్థులను ఒప్పించుచుండెను | ? |
| 60. | అ॥కార్య 18:18 | : | కెంక్రేయలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 61. | అ॥కార్య 18:19 | : | ఎఫెస్సు సమాజమందిరము తాను మాత్రము సమాజమందిరములో ప్రవేశించి యూదులతో తర్కించుచుండెను | ? |
| 62. | అ॥కార్య 18:27 | : | అకయలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 63. | అ॥కార్య 19:8 | : | అతడు సమాజమందిరములోనికి వెళ్ళి ప్రసంగించుచు, ఎలోహీం రాజ్యమును గూర్చి తర్కించుచు ధైర్యముగా మాటలాడుచు మూడు నెలలు గడిపెను. | ? |
| 64. | అ॥కార్య 20:6 | : | త్రోయలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 65. | అ॥కార్య 20:15 | : | అస్సు, మిలేతు సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 66. | అ॥కార్య 21:3,4 | : | తూరులోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 67. | అ॥కార్య 21:7 | : | తోలెమయి సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 68. | అ॥కార్య 21:8 | : | కైసరియలోని సమాజమందిరము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 69. | అ॥కార్య 21:17 | : | యెరూషలేములోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 70. | 1 కొరింథీ 16:19 | : | ఆసియాలోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 71. | రోమా 16:4 | : | అన్యజనులోని సమాజమందిరములు (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| **సహూదరుల ఇంట ఉన్న సమాజములు** | | | | ? |
| 1. | రోమా 16:4 | : | అకుల్ల, ప్రిస్కిల్ల ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 2. | 1కొరింథీ 16:19 | : | అకుల్ల, ప్రిస్కిల్ల ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 3. | ఫిలేమోను 1:2 | : | ఫిలేమోను ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 4. | కొలస్సీ 4:15 | : | నుంప ఇంట ఉన్న సమాజము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |

పై వాక్యాధారములన్నియు మొదటి శతాబ్దంలో యషువ మెస్సీయ, ఆయన శిష్యులు విశ్రాంతిదినముననే ఆరాధనకు కూడినట్లు బుజువు చేయుచున్నవి. ఆదివారం ఆరాధన అనునది అపోస్తులులకు అసలు తెలియనే తెలియదు. అదేవిధముగా ఆయన పేరు **యషువ మెస్సీయ** అని మాత్రమే ఆయన శిష్యులైన అపోస్తులులకు తెలుసు. ఆ నామమునే వారు ప్రకటించారు, ఆ నామములోనే వారు బాప్తీస్మములు ఇచ్చియున్నారు. ఆ నామమునే వారు బోధించారు. అపోస్తులుడైన సౌలు ఆరాధించుటకు యెరూషలేము యావె ఆలయమునకు వెళ్ళాడని అ॥కార్య 22:17, 24:11 వచనములు బుజువు చేయుచున్నవి. యావె నియామక కాలములను (లేవీ 23వ అధ్యాయము, యోబు 24:1, యెహెజ్కేలు 46:1,3,9) ఆచరించుటకు యెరూషలేములోని యావె ఆలయమునకు వెళ్ళేడివాడు అ॥కార్య 18:21, అ॥కార్య 20:16, యషువ మెస్సీయను నమ్మినవారిని సమాజమందిరములలోనే హింసించినట్లు అ॥కార్య 9:23, 22:19, 26:11 వాక్యములు బుజువు చేయుచున్నవి. గనుక ఆది అపోస్తులులు యావె నియామక కాలములను తెలియపర్చు బైబిల్ క్యాలెండరును అనుసరిస్తూ వారు విశ్రాంతిదినములలో మాత్రమే ఆయనను ఆరాధన చేసినట్లు పై లేఖనభాగములన్నియూ బుజువుచేయుచున్నవి.

మూడవ శతాబ్దంలో అబద్ధబోధకులు బయలుదేరి ఆదివారం ఆరాధనలు మొదలుపెట్టారు. వాళ్ళే **ఆదివారం పునరుత్థానదినమని, ఆదివారం రొట్టె విరిచారని, ఆదివారం చందా అని** విశ్వాసులను మోసగించడం చేసారు. ఆ మోసంలోనే క్రైస్తవలోకం అంతా మోసపోయింది. మెస్సీయ అను మాటను మరుగుచేసి క్రిస్టోస్ (క్రీస్తు) అని, షబ్బాత్ ఆరాధనను మరుగుచేసి ఆదివారపు అరాధనను ప్రవేశపెట్టి, నీసాన్ 14 మరణదినమును మరుగుజేసి గుడ్‌ఫ్రైడే అనియు, నీసాను 17 పునరుత్థానదినమును మరుగుచేసి ఆదివారం ఈస్టర్ అనియు, పస్కాను మరుగుచేసి ప్రభురాత్రి భోజనమనియు, పర్ణశాల పండుగను మరుగుచేసి క్రిస్మస్ అనియు నీసాన్ 1ని మరుగుచేసి జనవరి 1 జానస్ దేవత అరాధనను ప్రవేశపెట్టి అదేరీతిగా ఇంకా ఎన్నో విషయములు ముంచుడు బాప్తీస్మమునకు బదులు చిలకరింపును, మొదలగు ఎన్నో మార్పులు చేసి ఆఖరికి బైబిల్ తర్జుమా అంటూ నామమును మార్చివేసి క్రైస్తవులను నరకాగ్నికి నడిపించుట జరిగినది. అదే నేడును కొనసాగుచున్నది. సత్యము సంతవీధిలో పడియున్నది. దానిని గ్రహించువారు ఇరుకు మార్గములో ప్రవేశించి పోరాడుచున్నారు. విశాలమార్గమైన ఆదివారపు అరాధనలో అనేకులు నాశనమునకు పోవుచున్నారు. సత్యవంతులైన మీరు ఈ విషయములను గ్రహించగలరని ఆశిస్తున్నాము.

చాలామంది క్రైస్తవ బోధకులు "షబ్బాతు"కు వ్యతిరేకంగా చాలా పుస్తకాలు వ్రాసారు. చాలా చోట్ల చాలా నీచంగా సబ్బాతీయులపై ప్రసంగాలు చెయ్యడం, ఛాలెంజ్‌లు చేయడం నేను విన్నాను. అయితే వీళ్ళెవరికీ సెవంత్‌డే అడ్వంటిస్ట్‌లు గాని లేక ఇతర గ్రూపులైన సబ్బాతువారు సరియైన సమాధానం చెప్పలేకపోవడంతో, వీరు బోధించేదే సత్యమని భ్రమపడుచూ అడ్డూ అదుపులేని విధంగా పేట్రేగిపోతున్నారు. ఇట్టి అబద్ధబోధకులకు సరియైన సమాధానం వాక్యప్రకారం చెప్పాలనే దృఢసంకల్పంతో **"అబద్ధబోధకుల ఆదివారం ఆరాధన, అబద్ధబోధకుల గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే, అబద్ధబోధకుల క్రిస్మస్"** మొదలగు పత్రికలు నేను ప్రింట్‌చేసి క్రైస్తవ ప్రపంచానికి అందించాను. దానితో కొంచెం ఈ అబద్ధబోధకులకు బ్రేక్ పడింది. విశ్వాసులు సహితం ఆలోచించడం మొదలుపెట్టారు. బైబిలు తిరగేసి పరిశీలిస్తున్నారు. అందునుబట్టి పరమతండ్రికి వందనములు. ముఖ్యంగా "షబ్బాతు"కు వ్యతిరేకంగా బోధించే బోధకులు చెప్పే ఘోరమైన అబద్దాలు ఏమంటే:

**1. ఆదివారం పునరుత్థాన దినం.....................మార్కు 16:9**

**2. ఆదివారం రొట్టె-ద్రాక్షారసం.......................అ॥కార్య 20:7**

**3. ఆదివారం చందా ఎత్తడం..........................1కొరింథీ 16:1,3**

ఈ మూడు రిఫరెన్సుల మీద వీళ్ళ అబద్ధబోధ కట్టబడి ఉంది. దీనికి తోడు మెస్సీయ వచ్చి ధర్మశాస్త్రం కొట్టిపారేశాడని కొలస్సీ 2:15-17, ఎఫెస్సీ 2:14 చూపిస్తారు. సహజంగా క్రైస్తవ విశ్వాసులకు ఉన్న బలహీనత ఏమంటే, ఎవరైనా ఏదైనా ఒక వాక్యం చూపించగానే దాని ముందు వెనుకలు ఆలోచించకుండా నమ్ముతారు. దానిని ఆసరాగా తీసుకొని ఈ అబద్ధబోధకులు క్యాష్ చేసుకుంటున్నారు. వాళ్ళని బోధకులు కీలుబొమ్మల్లా ఆడిస్తున్నారు. ఎవరైనా కొంచెం వాక్యంలో బలంగా ఉంటే వాళ్ళకి ఈ అబద్ధబోధకులు దూరంగా ఉంటారు. యోసేపు చొక్కాచూసి యాకోబు మోసపోయాడు (ఆది 37:31-35) యోసేపు చొక్కా చూసి పోతీఫర్ మోసపోయాడు (ఆది 39:6-20) అలా వాక్యం చూసి మోసపోతున్నారేగాని దాని వెనుక ఉన్న సత్యాన్ని గ్రహించుటలేదు. సత్యమైనది దూరముగాను బహులోతుగాను ఉన్నది. దాని పరిశీలన చేయగలవాడెవడని (ప్రసంగి 7:24) ప్రసంగి ప్రశ్నించుచున్నాడు. నిజమనేది నిలకడమీద తెలుస్తాది గాని చూపించే సాక్ష్యం మీద ఆధారపడిలేదు. (అది సాక్ష్యమా?అబద్ధసాక్ష్యమా?) అది వాక్యమా? లేక వారి అబద్ధమును కప్పిపుచ్చుకొనుటకు వాడుకుంటున్న వాక్యమా? అనునది సత్యాన్వేషులు కనిపెట్టాలి. వారు మాత్రమే కనిపెట్టగలరు. దావీదు మహారాజు తెకోవ స్త్రీని (2సమూ 14:1-21) కనిపెట్టినంత చక్కగా అమ్నోనును (2సమూ 13:1-21) కనిపెట్టి ఉంటే, తామారు జీవితం నాశనమయ్యేది కాదు. **అటులనే విశ్వాసులైన మీరు ముందు మీ బోధకులను కనిపెట్టండి. మీరు ఎంతసేపూ ఇతర బోధకులు చెప్పేది తప్పు, ఇతర బోధకులు అబద్ధబోధకులు అని అనుకుంటున్నారు గాని, మీ బోధకులే/ మీ అయ్యగార్లే అబద్ధబోధకులేమో కొంచెం కనిపెట్టి చూడండి సత్యమేదో మీకే తెలుస్తుంది.** చూడండి, మన మాదిరి మన గురువు యషువ మెస్సీయ సాతానుని ఎలా కనిపెట్టాడో :మత్తయి 4:1-11. సాతానుకు ఎలా సమాధానం చెప్పాడో చూసారు గదా! పేతురులో ఉన్న సాతానుని కూడా ఎలా పసిగట్టాడో అదీ చదవండి మత్తయి 16:22,23 గనుక అబద్ధబోధకులు చూపించే వాక్యములలో ఉన్న అబద్దాలు ఇప్పుడు పరిశీలిద్దాం!

**1. ఆదివారం పునరుత్థాన దినమా?:** యషువ మెస్సీయ పస్కాపశువుగా (1కొరింథీ 5:7) బైబిలు క్యాలెండరు ప్రకారం బైబిలు మొదటి నెలయైన నీసాన్/అబీబ్ 14వ తారీఖున చనిపోవాల్సి ఉంది (లేవీ 23:5, సంఖ్యా28:16) నీసాన్ 14వ తారీఖు పస్కా సిద్ధపరచు దినమైయున్నది. అదే రోజు ఆయన మ్రానుపై మరణించియున్నాడు. నీసాన్ 15వ తారీఖు పులియని రొట్టెల పండుగ మొదటి దినము (మత్తయి 27:62, మార్కు 15:42, లూకా 23:54యోహాను 19:31) దానినే హెబ్రీభాషలో ఖోదేష్ మిక్రా (పరిశుద్ధ సమాజపుదినము/పండుగ విశ్రాంతిదినము) అని అంటారు. యోనా ప్రవచనం ప్రకారం (యోనా 1:17 మత్తయి 12:39,40) ఆయన సమాధిలో మూడు రాత్రుళ్ళు, మూడు పగళ్ళు ఉండవలసి ఉన్నది. అంటే 72 గంటలు ఆయన సమాధిలో ఉండవలసి ఉన్నది. ఆ ప్రకారంగా ఆయన 3 రాత్రుళ్ళు 3 పగళ్ళు భూగర్భంలో ఉండి నీసాన్ 17వ తారీఖు అంత్యదినమున లేచియున్నాడు. కనుక ఆయన చనిపోయినది నీసాన్ 14, ఆయన పునరుత్థానుడైనది నీసాన్ 17. గనుక **"గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే"** అనునది అబద్ధబోధకులు క్రైస్తవులను మోసగించడానికి ఉపయోగించిన ఒక అస్త్రం. బైబిలు తేది చెప్తుంటే, ఈ అబద్ధబోధకులు వారమును చూపించి మోసగిస్తున్నారు. గనుక బైబిల్ క్యాలెండరు ప్రకారం మొదటి నెలయైన నీసాన్ 14వ తేదీ మరణ దినం నీసాన్ 17వ తేదీ మెస్సీయ పునరుత్థాన దినం. **అది ఆదివారం కాదు. AD 31వ సంవత్సరంలో అది బుధవారం వచ్చినది.**

**2. ఆదివారం రొట్టె-ద్రాక్షారసమా? :** అ॥కార్య 20:7 వచనం అనేక ఇంగ్లీష్ బైబిళ్ళలో **శనివారము సాయంకాలమున అని వ్రాయబడిఉంది.** కొన్ని ఇంగ్లీష్ బైబిళ్లలో వారములోని మొదటి దినమున అని ఉంది. ఇంతకీ అది ఎప్పుడు? బైబిలు కాలమానప్రకారం సాయంత్రం నుండి మరుసటి సాయంత్రం వరకూ ఒక రోజు ఆది 1:5, లేవీ 23:32, లూకా 23:54, గనుక అది ఎప్పుడో ఇప్పుడు చూద్దాం. సాయంకాలంతో రోజు ప్రారంభమవుతుంది. గనుక అ॥కార్య 20:7 పరిశీలిద్దాం.

**అ౹౹కార్య 20:7 అనేక తర్జుమాలలో:**

అనేకమైన బైబిలు తర్జుమాలలో ఈ వాక్యము అపోస్తలులు షబ్బాతు దినమున, షబ్బాతు జరిగిపోయిన సాయంత్రమున అనగా శనివారము రాత్రి కూడుకున్నట్లు తెలియపర్చుచున్నది.

1. **ది న్యూ ఇంగ్లీష్ బైబిల్** : "శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
2. **కంకార్డెడ్ వెర్షన్** : "షబ్బాతు దినములలో ఒక దినము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
3. **ది న్యూ టెస్ట్‌మెంట్ బై విల్లియం బార్క్లీ** : "శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునకు కూడినప్పుడు......"
4. **గుడ్ న్యూస్ ఫర్ మోడరన్ మేన్** : "శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునకు కూడినప్పుడు......"
5. **దయాగ్లాట్** : (ఒక ఇంటర్‌లైనర్ ట్రాన్స్‌లేషన్ బై బెన్ విల్సన్) "షబ్బాతులలో మొదటన, మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
6. **ది కింగ్‌డమ్ ఇంటర్‌లైనర్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ది గ్రీక్ స్క్రిప్చర్స్** : "షబ్బాతులలో ఒక షబ్బాతున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
7. **న్యూ ఇంటర్‌నేషన్ వెర్షన్ ఇంటర్‌లైనర్ గ్రీకు/ఇంగ్లీష్ న్యూటెస్ట్‌మెంట్** : "షబ్బాతులలో ఒక షబ్బాతున మేము కూడినప్పుడు......"
8. **ది ఇంటర్‌లైనర్ హిబ్రూ/గ్రీకు ఇంగ్లీష్ బైబిలు** : "షబ్బాతులలో ఒక షబ్బాతున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
9. **ది జ్యూయిష్ న్యూ టెస్టమెంట్** : "శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
10. **ఫెర్రర్ ఫెంటన్ వెర్షన్** : "షబ్బాతులో మొదటన మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
11. **నోగ్రేటర్ లవ్ బై రుచుంగా పొడైట్** : "శనివారము సాయంత్రమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
12. **హోలీబైబిల్ ఈజీ టు రీడ్ వెర్షన్ బై డబ్ల్యూ.బి.టి.సి** : "శనివారము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
13. **ది న్యూ టెస్టమెంట్ ఇన్ ది లాంగ్వేజ్ టుడే బై విలియం ఎఫ్ బెక్** : "శనివారము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"
14. **న్యూ వర్ల్డ్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ది హూలీ స్క్రిప్చర్స్** : "వారములోని మొదటిదినము మేము సహవాస భోజనము చేయుటకు కూడినప్పుడు......"
15. **కింగ్ జేమ్స్ వెర్షన్** : "వారములోని మొదటి దినమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు......"

**గమనిక :** బైబిలు కాలమాన ప్రకారం సాయంత్రం 6 గంటలనుండి మరుసటి సాయంత్రం 6 గంటలకు (24 గంటలు) ఒక దినము.

చదవండి ఈ వాక్యాలు ఆది 1:5, లేవీ 23:32, యోహాను 11:9, నెహెమ్యా 13:19, నిర్గమ 12:18, బైబిలు పరంగా ప్రతీ దినమునకు ముందు రాత్రి తర్వాత పగలు వచ్చును. అ౹౹కార్య 20:7-10 వచనములు శనివారం రాత్రి జరిగిన సన్నివేశాల్ని ఎత్తిచూపిస్తున్నాయి. అ౹౹కార్య 20:11 తెల్లవారు వరకు సంభాషించిన తరువాత సౌలుగారు బయలుదేరి వెళ్ళినట్లు చూడగలము.

| శనివారం సాయంకాలం (ఆదివారం మొదలు) | ఆదివారం పగలు |
|---|---|
| - సౌలు రొట్టె విరుచుట అంటే ఆహారము తినుట ........ అ౹౹కార్య 20:7 | - సౌలు తెల్లవారిన తర్వాత బయలుదేరుట ........ అ౹౹కార్య 20:11 |
| - అర్ధరాత్రి వరకూ ప్రసంగించుట........ అ౹౹కార్య 20:7 | - సహోదరులను అస్సులో కలుసుకొనుట ........ అ౹౹కార్య 20:13 |
| - మేము కూడియున్న మేడగదిలో అనేక దీపములుండెను........ అ౹౹కార్య 20:8 | - ఓడ ఎక్కి మితులేనేకు వెళ్ళుట........ అ౹౹కార్య 20:14 |
| - ఐతుకు మూడవ అంతస్తు నుండి పడిపోవుట ........ అ౹౹కార్య 20:9 | గమనిక : సౌలు ఎక్కడ విరిచాడు రొట్టె? ఎక్కడ చేసాడు ఆదివారం ఆరాధన? |
| - సౌలు క్రిందకి వెళ్ళి అతనిని పైకి తెచ్చుట........ అ౹౹కార్య 20:10 | సౌలుగారి వాడుక విశ్రాంతిదినమున సమాజమందిరములోనికి వెళ్ళి |
| - మరళా రొట్టె విరిచి తినుట, అంటే ఆహారము తినుట........ అ౹౹కార్య 20:11 | ఆరాధించుట ........ అ౹౹కార్య 17:2, 1కొరింథీ 11:1 |
| - తెల్లవారు వరకూ విస్తారముగా సంభాషించి బయలు దేరుట ........ అ౹౹కార్య 20:12 | అపోస్తలుడైన సౌలు ఆదివారం ఆరాధన చేయలేదు. చేయమని ఎక్కడా చెప్పలేదు. గనుక మోసపోకండి. |
| - చిన్నవాడిని బ్రతికించి వారికి విశేషమైన ఆదరణ కలిగించుట ........ అ౹౹కార్య 20:12 | |
| ఆ ది వా ర ము | |

అపోస్తలుడైన సౌలు 3వ మిషనరీ ప్రయాణంలోని ఒక సన్నివేశంయింది. పులియని రొట్టెల దినములు (నీసాన్ 15,16,17,18,19,20,21) అయిన తర్వాత మేము ఓడ ఎక్కి ఫిలిప్పీ విడిచి అయిదు దినములలో (నీసాన్ 22,23,24,25,26) త్రోయకు వచ్చి అచ్చట వారి యొద్ద ఏడు దినములు (నీసాన్ 27,28,29,30, జీవ్ 1,2,3) గడిపితిమి. జీవ్ 4న జరిగిన సంగతులు అ౹౹కార్య 20:7లో రికార్డు చేయబడినది. అది రాత్రివేళ జరిగిన సంఘటన పగలు సౌలుగారు ఓడ ప్రయాణంలో ఉన్నాడు. సౌలు ఆదివారం ఆరాధన ఎక్కడ చేసాడు? పగలంతా ప్రయాణంలో ఉంటే ఆరాధన ఎక్కడ జరిపించాడు?

గనుక సత్యాన్వేషులు ఆలోచించండి. కంపానియన్ బైబిలు: బై ఇ. డబ్ల్యూ బుల్లింగర్ యొక్క నోట్స్ కూడా చదవండి.

అ౹౹కార్య 20:6,7 మరియు అ౹౹కార్య 2:42 చదివితే "రొట్టె విరుచుట" అంటే సాధారణ ఆహారము వారు భుజించినది మాత్రమేనని (అ౹౹కార్య 2:42,46) గ్రహించవలసియున్నది. "రొట్టె" వారి సాధారణ ఆహారం (కామన్ మీల్)... అందుకే మెస్సీయ రొట్టెలు పంచి యిచ్చేవాడు. చదవండి ఈ వాక్యాలు: అయిదువేలమందికి మత్తయి 14:15-21, నాలుగువేలమందికి మార్కు 8:1-9, ఎమ్మాయి మార్గంలో లూకా 27:33-35, అలాగే యోహాను 6:26,27, సౌలుగారు ఓడలో విరిచినది అ౹౹కార్య 27:33-35, అర్ధరాత్రి తినినది అ౹౹కార్య 20:7-10, శిష్యులు ఇంటింటా తినినది అ౹౹కార్య 2:42-46, ఇవన్నీ సాధారణ ఆహారంగా వారు తినిన రొట్టెలు "రొట్టె" అని కనిపించిన చోటెల్లా ప్రభురాత్రి భోజన సంస్కారం అని భ్రమించుట సంస్కారం కాదు, గనుక ఆదివారం అపోస్తలులు రొట్టెవిరిచారని చెప్పుట, ద్రాక్షరసము త్రాగారని బోధించుట వాక్యవిరోధపు బోధయైయున్నది.

**3. ఆదివారం చందా ఎత్తడమా?:** 1కొరింథీ 16:1-3, వరకూ చదివారు కదా! ఒక్కనిమిషం ఆగండి. యూదులు షబ్బాతు దినమున మనీట్రాన్స్‌యాక్షన్స్ చెయ్యరు. షబ్బాత్ అంటే విశ్రాంతిదినం అయ్యిపోగానే (మత్తయి 28:1) ఆదివారం వచ్చేస్తుంది గనుక, అప్పుడు ఇచ్చు-పుచ్చుకొను విషయాలు చేస్తారు. గనుక శనివారం సమాజంగా కూడి (హెబ్రీ 10:24) ఆరాధనలు ముగిసిన తర్వాత యెరూషలేములోను, యూదయలోను సహోదరులకు కరువు తటస్థించి నందున (అ౹౹కార్య 11:27-30) వారి కొరకై ప్రోగుచేయుచున్న చందా అది. కానుకలు, దశమభాగములు మొ౹౹గు అర్పణలన్నీ షబ్బాతు దినమున ఆరాధనలో వారు సమర్పిస్తారు. అది పరమతండ్రికి చెందినవి. ఈ 1కొరింథీ 16:1-3 చందా కరువులో ఉన్న పరిశుద్ధుల నిమిత్తమైనది, 2కొరింథీ 9:1-12. అపోస్తలులు కరువులో ఉన్న పరిశుద్ధుల కొరకు చందా పోగుచేసి వారికి పంపిస్తుంటే, ఈ వాక్యం చూపించి ఆదివారం చందా అని కరువులో ఉన్న వారికి యివ్వవలసిన సొమ్ము కూడా ఆ అబద్ధబోధకులు ప్రజల దగ్గర దోచేస్తున్నారంటే : ఈ ప్రజలకు తెలిసిన వాక్యమేమిటి? వారి బోధకులు చెప్పే సత్యమేమిటి? గనుక ఆలోచించండి. సోహోదరులారా మోసపోకండి.

# ఆదివారం ఆరాధన ఎలా వచ్చింది?

## అబద్ధ బోధకులు పునరుత్థాన దినమని చెప్పినందునా? లేక రోమన్ కథోలిక్ పోపు మార్చినందునా?

## "SUNDAY MAY MARK OF AUTHORITY AND POWER" అని అంటున్న కాన్‌స్టంటైన్ చక్రవర్తి A.D. 321




మత్తయి 28:1 ప్రకారం విశ్రాంతిదినము శనివారం దానియేలు 7:25 ప్రవచన నెరవేర్పుగా రాజైన కాన్‌స్టంటైన్ సృష్టికర్త పండుగ కాలములను, న్యాయ పద్ధతులను నివారణ చేయబూనుకొని క్రీ౹౹శ౹౹ 321లో శనివారమున సబ్బాతు ఆరాధన కూడు పద్ధతిని ఆదివారమున ఆరాధనకు మార్చినట్లు చరిత్రలు, ఎన్‌సైక్లోపీడియాలు, బైబిలు డిక్షనరీలు ఋజువు చేయుచున్నవి. లేఖనాలు పరిశీలిస్తుంటే ఆదివారమున ఆరాధనకు కూడవలెనన్న ప్రసక్తి లేనేలేదు.

ఆదివారము అన్నమాట క్రొత్త నిబంధనలో 8 సార్లు మాత్రమే కనిపించును. అయిననూ అవి ఆరాధనకు సంబంధించిన రిఫరెన్సులు కానే కావు. చదవండి. **మత్తయి 28:1, మార్కు 16:2,9 లూకా 24:1 యోహాను 20:1, 19, అ౹౹కార్య 20:7, 1 కొరింథీ 16:2.**

మన రక్షకుడైన యషువ మెస్సీయ శనివారమునసే ఆరాధనకు కూడినాడు, వెళ్ళినాడు, బోధించినాడు. అది ఆయన వాడుక, క్రమము. **మత్తయి 4:23, 9:35, 12:9-14, 13:53, మార్కు 1:21, 39, 3:1-6, 6:2 లూకా 4:15, 16, 31. 6:6-11, 13:10-17, యోహాను 6:59, 9:14, 18:20.** ఎందుకంటే యషువ మెస్సీయ విశ్రాంతి దినమునకు యజమానుడై యున్నాడు. మత్తయి 12:8 మార్కు 2:28, లూకా 6:5.

ఆయన శిష్యులైన అపోస్తలులంతా శనివారమునే ఆరాధన కూడినారు. వెళ్ళినారు. అది వారి వాడుక క్రమము, చదవండి **అ౹౹కార్య 9:20, 13:5,14,42,44, 14:1, 16:13-15, 17:1-4, 10, 18:4,19. 19:8.**

అపోస్తలులంతా యషువ మెస్సీయను పోలి మరియూ ఆయన అడుగుజాడల మాదిరిలో ఒకే ఆత్మతో నడిచారు. (1కొరింథీ 11:1, +1 పేతురు 2:21. +అ౹౹కార్య 4:32) విశ్వాసులందరినీ అదే పునాదిమీద కట్టినారు. (ఎఫెసీ 2:20) ఆ బోధ నిమిత్తమే పోరాడమన్నారు. (యూదా 3) అన్ని సమాజములకు అదే క్రమమును నేర్పినారు. (1కొరింథీ 4:17, 7:17).

వాక్య ప్రకారం ఆదివారం పనిచేయవలసిన రోజు, అలా లేఖనాలలో ఆజ్ఞాపించబడియున్నది. నిర్గమ 20:9, సృష్టికర్త పనిచేసినరోజు (ఆది 1:3-5) యావె ఆలయము మూయబడినరోజు (యెహె 46:1) పనిచేసుకునే రోజు (లూకా 13:14) ఆదివారం ఆరాధనకు కూడుట అనునది సాతాను క్రియ. అది పరలోకపు తండ్రి ఆజ్ఞ కాదు.

అబద్ధబోధకులు అ౹౹కార్య 20:7 చూపించి ప్రభురాత్రి భోజనమనీ, 1 కొరింథీ 16:2 చూపించి ఆదివారపు చందా అని, మార్కు 16:9 చూపించి పునరుత్థాన దినమనీ మోసగించుచున్నారు. (ఇండియా బైబిలు లిటరేచర్ వారి "The Family Devotional Study Bible" మరియు "Good News Bible" తీసి మార్కు 16:9-20 గూర్చి ఏమి వ్రాయబడినదో చదవండి చదివి ఆదివారము పునరుత్థానము అనే మోసపు మాటలు మానండి) అబద్ధబోధకులలో ఆరితేనవారైతే దినములతో సంబంధములేదు. అన్ని దినములు సమానమే అన్ని దినాలు ఆరాధనచేయవచ్చునని మోసగిస్తున్నారు. వేశ్యలకు అన్ని దినములు సమానమే (యెహెజ్కేలు 23:38) నని వాక్యం బోధించుచున్నది.

నిత్యజీవంలో ప్రవేశించాలంటే ధర్మశాస్త్రములోని (లూకా 10:25-28) ఆజ్ఞలు గైకొనవలసి ఉన్నదని మెస్సీయ బోధించాడు. మత్తయి 19:16-20 అలాగే అపోస్తలులు బోధించారు. 1 కొరింథీ 7:19, ప్రకటన 12:17, 22:14 (See in English) పది ఆజ్ఞలలో గల నాల్గవ ఆజ్ఞ విశ్రాంతిదినమైన శనివారమున ఆరాధన కూడుటయైయున్నది. నాశనముకు పోవు ఆదివారపు ఆరాధన ద్వారము వెడల్పు విశాలమైయున్నది. ప్రపంచంలోని క్రైస్తవులందరూ అదే దారిలో నరకమునకు ప్రయాణం చేస్తూ ఉన్నారు. మత్తయి 7:13,14. మీరు నేడైనా కళ్ళు తెరచి సత్యము గ్రహించండి.

ఆదివారము ఆరాధనకు పిలుచు ప్రతీవాడూ అబద్ధబోధకుడే. నిజ విశ్వాసుల ఆరాధనా దినము శనివారమే సమాజముగా కూడుట మానక... (హెబ్రీ 10:24), సమాజమందిరములన్నియు సబ్బాతుదినముననే ఆరాధనకు కూడుకొనును. యెహెజ్కేలు 46:1,3,9, లూకా 23:56, అ౹౹కార్య 13:42, 44.

# యషువ మెస్సీయ ఎవరు ఎప్పటివాడు? యేసుక్రీస్తు ఎవరు ఎప్పటివాడు?

మొదటి శతాబ్దంలోని యషువ మెస్సీయ శిష్యులకు యేసుక్రీస్తు అనే పేరు తెలియదు. అటులనే ఈసోస్ క్రిస్టోస్, జీసస్ క్రైస్ట్, ఈసా మస్సి మొదలగు పేర్లు వారికి తెలియవు. వారు యషువ మెస్సీయను మాత్రమే ఎరుగుదురు. వారు ఆ నామమునే బోధించారు. ఆ నామములోనే బాప్తీస్మములు ఇచ్చారు. నేడు చాలామంది వాక్యము, చరిత్ర, కాలము ఎరుగని క్రైస్తవ బోధకులు, విశ్వాసులు యషువ మెస్సీయ నామమును బోధించువారిని అబద్దబోధకులని రకరకాల పేర్లతో నిందిస్తూ దూషిస్తూ ఉన్నారు. వాస్తవానికి ఎవరు అబద్దబోధకులో ఈ క్రింది చార్టును పరిశీలించి సత్యమును గ్రహించవలసినదిగా పాఠకులను కోరుచున్నాము. ఉదా:-మొదటి శతాబ్దంలో అపోస్తలుడైన సౌలు తిమోతికి ఫోన్ చేసి మాట్లాడాడు అని నేను బోధిస్తే మీరు నమ్ముతారా?నమ్మరు. ఎందుకంటే ఆ కాలంలో ఫోన్లు లేవు. అదేవిధంగా అపోస్తలుడైన పేతురు యోహానులు కలిసి విమానంలో గాని, బస్సులో గాని లేక మోటార్‌సైకిల్‌పై గాని లేక కారులో గాని ప్రయాణం చేసారని గాని నేను బోధిస్తే మీరు నమ్ముతారా? నమ్మరు. ఎందుకంటే ఆ కాలంలో అవి లేవు గనుక. అదే విధంగా అపోస్తలుల కాలంలో అంటే మొదటి శతాబ్దంలో యేసుక్రీస్తు అనే పేరు లేదు, అది వారికి తెలియదు. తెలుగు బైబిలు చరిత్ర చదవండి. ఈక్రింది చార్టును పరిశీలించండి. యేసుక్రీస్తు అనే పేరు 1818లో మాత్రమే వచ్చినది. కాని ఆయన స్వచ్ఛమైన పేరు (ఆయన నిజమైన పేరు) యషువ మెస్సీయ అనునది మాత్రమే.

## క్రైస్తవుల్లారా! మోసపోకండి

## యషువ మెస్సీయ శిష్యులకు యేసుక్రీస్తు నామము తెలియదు




### మొదటి శతాబ్దం

**BC O4** :యషువ మెస్సీయ జననం (పర్ణశాలల పండుగ)
**AD 31** :యషువ మెస్సీయ మరణం (పస్కా పండుగ)
ఆయన జీవించినది 33 1/2 సం॥లు
ఆయన సేవ చేసినది 3 1/2 సం॥లు
మెస్సీయ శిష్యుల లేఖ అ॥కార్య 15:23-35

**క్రొత్తనిబంధన పుస్తకములు వ్రాయబడిన కాలము:**

1. 45-50 .............. యాకోబు
2. 49-52 .............. గలతీ పత్రిక
3. 50..................... మత్తయి సువార్త
4. 51..................... 1థెస్సలోనీక పత్రిక
5. 51..................... 2థెస్సలోనీక పత్రిక
6. 56..................... 1 కొరింథీ పత్రిక
7. 57..................... 2 కొరింథీ పత్రిక
8. 57,58 ............... రోమా పత్రిక
9. 60..................... లూకా సువార్త
10. 60..................... అపోస్తలుల కార్యములు
11. 60..................... ఎఫెస్సీ పత్రిక
12. 60..................... ఫిలిప్పీ పత్రిక
13. 60..................... కొలస్సీ పత్రిక
14. 60..................... హెబ్రీ పత్రిక
15. 60..................... ఫిలేమోను పత్రిక
16. 64..................... 1 తిమోతి పత్రిక
17. 65..................... తీతు పత్రిక
18. 65..................... 1 పేతురు పత్రిక
19. 66..................... 2 పేతురు పత్రిక
20. 67..................... 2తిమోతి పత్రిక
21. 68..................... మార్కు సువార్త
22. 68..................... యూదా పత్రిక
23. 85-90 .............. యోహాను సువార్త
24. 90-95 .............. 1యోహాను ప్రతిక
25. 90-95 .............. 2యోహాను పత్రిక
26. 90-95 .............. 3యోహాను పత్రిక
27. 95-100 ............ ప్రకటన గ్రంథం




### 2-5వ శతాబ్దం

హెబ్రీ బైబిలు (అ॥కార్య 21:40, 22:1, 26:14)
ఆయన పేరు : యషువ మెషియాక్
అరామయిక్ బైబిలు : యెషువ మెస్సీయ
గ్రీకు, లాటిన్ వల్లేట్ బైబిల్స్ : ఈసు క్రిస్టి
405 జెరోమ్ లాటిన్ వల్గేట్ : ఈసు క్రిస్టి
నోవ వల్గేటా బైబిలు : ఈసు క్రిస్టి
లాటిన్ వల్గేట్ బైబిలు : ఈసు క్రిస్టి
బిబ్లియ సాక్రా వల్గెటా : ఈసు క్రిస్టి




**మూడు భాషలలో వ్రాయబడెను : యోహాను 19:20**

1. హెబ్రీ : యషువ హ నజ్రీ మెలెక్ హ యహుదిమ్
2. గ్రీకు : యషువ హ నజరోయస్ హు బసిలియస్ ఐయోడయన్
3. రోమా : యషువ నజరీనస్ రెక్స్ ఇడోరమ్ (INRI)





### 13-16వ శతాబ్దం

1380 జాన్ విక్లిఫ్ న్యూటెస్టమెంట్ :ఈసస్ క్రిస్ట్
(మొట్టమొదటి చేతి ప్రతి ఇంగ్లిష్ బైబిలు)
1455 గూటెన్ బర్గ్ న్యూటెస్టమెంట్ :ఈసస్ క్రిస్ట్
1519 ఇరాస్మస్ బైబిల్ (గ్రీకు/లాటిన్) :ఈసస్ క్రిస్ట్
1522 మార్టిన్ లూథర్ న్యూటెస్టమెంట్ :ఈసస్ క్రిస్ట్
1535 మైల్స్ కోవర్‌డేల్ బైబిలు :ఈసస్ క్రిస్ట్
1537 మాథ్యూ బైబిలు :ఈసస్ క్రిస్ట్
1541 గ్రేట్ బైబిలు :ఈసస్ క్రిస్ట్
1549 టిండేల్ బైబిలు :ఈసస్ క్రిస్ట్
1550 స్టెఫనాస్ బైబిలు (గ్రీకు) :ఈసోస్ క్రిస్టోస్
1551 టావర్‌నర్స్ బైబిలు :ఈసస్ క్రిస్ట్
1552 జగ్స్ టిండేల్ న్యూటెస్టమెంట్ :ఈసస్ క్రిస్ట్
1557 జెనెవా బైబిలు :ఈసస్ క్రిస్ట్
1568 బిషప్స్ బైబిలు :ఈసస్ క్రిస్ట్
1569 స్పేనిష్ "బేర్" బైబిలు :ఈసు క్రిస్ట్
1582 డవేరీమ్స్ :ఈసస్ క్రిస్ట్
1583 జెనెవా బైబిల్ :ఈసస్ క్రిస్ట్
1599 హట్టర్ పోలీగ్లాట్ :ఈసస్ క్రిస్ట్
**1611 కింగ్ జేమ్స్ వెర్షన్ :ఈసస్ క్రిస్ట్**
1624 టెక్స్‌టస్ రెసిప్టస్ :ఈసో క్రిస్టో




### 18-20వ శతాబ్దం

1709 మొదటి ఇంగ్లిష్ అమెరికన్ బైబిల్ : **జీసస్ క్రైస్ట్**
*1712* తెలుగు బైబిలు తర్జుమా మొదలు పెట్టుట
1715 తమిళ బైబిలు తర్జుమా (జీగెన్‌బాగ్ చేసెను)
1719 బెంజమిన్ షూల్జ్ తర్జుమాను కొనసాగించెను
1727 తెలుగు బైబిలు (క్రొ.ని) తర్జుమా (బెంజమిన్ షూల్జ్)
1731 జాన్ విక్లిఫ్ బైబిల్ (ప్రింట్ అవ్వుట)
1732 తెలుగు బైబిలు (పా.ని) తర్జుమా (బెంజమిన్ షూల్జ్)
1795 కెప్టెన్ డాట్స్ తర్జుమా చేసెను
1805 విలియం కేరి, మార్ష్‌మన్, వార్డ అను త్రిమూర్తులు
1799-1834 విలియం కేరి
1804 బ్రిటీష్ అండ్ ఫారీన్ బైబిలు సొసైటీ
**1818 తెలుగు క్రొ.ని (ప్రింట్ అవ్వుట) యేసుక్రీస్తు**
(ఆనందరాయరు అనే బ్రహ్మణుడు తర్జుమా చేసెను)
1831 ఆదికాండము తెలుగులో ప్రచురించబడెను
1838 లూకా సువార్త (సి.పి. బ్రౌన్) ప్రచురించబడెను
1844 సువార్తలు అ॥కార్యలు రోమా ప్రచురించబడెను
1857 పాతనిబంధనను ముద్రించిరి
1881 తెలుగు బైబిలు బాప్టిస్ట్‌వారు
1904 ప్రస్తుతం తెలుగు వారు వాడుతున్న బైబిలు
1911 సవరించబడిన బైబిలు
1924 నవనిబంధన (లక్కవరం జమీందారు)
1941 తెలుగు రిఫరెన్సు బైబిలు
1953 వాడుకలో ఉన్న బైబిలు



compiled and designed by
**Bro Isaac E. Kusuma**
**website : www.aotle-india.org**
**e-mail:isaacekusuma@gmail.com**

**(బ్రన్‌హమైట్స్ వారలారా! మీరు భ్రమపడి ప్రజలను భ్రమపరిచి నరకానికి వెళ్ళకండి)**

## ఆది అపోస్తలులు యేసుక్రీస్తునామమును బోధించారా?














| | | | | | |
|---|---|---|---|---|---|
| హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ |
| ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ |
| యషువ మెస్సీయ | ఈసోస్ క్రిస్టోస్ | ఈసస్ క్రైస్ట్ | జీసస్ క్రైస్ట్ | యేసుక్రీస్తు (1818) | ఈసా మస్సీ |

యేసుక్రీస్తు నామములో బాప్తీస్మములు ఇచ్చారా? నిజంగా మీకు బైబిలు చరిత్ర తెలుసా? తెలియకపోతే నేర్చుకోండి అంతేగాని తప్పుడు బోధలు అబద్ధపు ప్రకటనలు చేయకండి. అనేకమందిని మీ దుర్భోధతో నరకమునకు పాత్రులనుగా చేయకండి. తెలుగు బైబిలు AD 1712-1953 కాలము నాటిది. "బైబిల్ సమాచార్" పుస్తకం 135-143 పేజీలలో గల తెలుగు బైబిలు చరిత్ర చదవండి. తెలుగు బైబిలుకి ముందు మన దేశంలో బ్రిటీషర్స్ ఉన్నారు. వారి వద్ద ఇంగ్లీషు బైబిలు ఉంది. ఇంగ్లీషు బైబిలుకి ముందు గ్రీకు బైబిలు ఉంది. గ్రీకు బైబిలుకి ముందు హెబ్రీ బైబిలు ఉంది. ఆది అపోస్తులులంతా హెబ్రీ బైబిలును (తోరా / ధర్మశాస్త్రము - ప్రవక్తల వచనములు) ఆధారంచేసుకునే బోధలు చేసారు. అపోకార్య. 13:14,15 అందులో 325లకు పైగా ప్రవచనములను తీసుకుని క్రొత్తనిబంధన పుస్తకములను వ్రాసారు. ఆది అపోస్తులులు ముందుగా వ్రాసిన పత్రిక : అన్యజనులకు సున్నతి అవసరంలేదనే పత్రిక అ॥కార్య॥ 15:19,20,23-31. తరువాత క్రొత్తనిబంధన పుస్తకములు AD 40-100 వరకూ వ్రాయబడినవి. తరువాత అవి గ్రీకులోనికి, ఇతర బాషలలోనికి, ఇంగ్లీషు, తెలుగు, హింధీ మొ॥గు బాషలలోకి అనువదించబడినవి.

క్రైస్తవబోధకులు ముఖ్యంగా, యేసునామం గ్రూపువారు బ్రన్‌హంని ఏడవ సంఘకాలదూత అని తప్పుడు ప్రచారంచేస్తూ, అపోస్తులులు యేసుక్రీస్తు నామంలో బాప్తిస్మములిచ్చారని AD 1712-1953లో వచ్చిన తెలుగు బైబిలును చూపిస్తూ, ఆది అపోస్తులులు బోధించిన "యషువ మెస్సీయ" నామమును మరుగుచేయుచూ గొంగబోధలుచేయుచూ అనేకమందిని అనేక మతశాఖలనుండి దొంగిలించుకొని వచ్చి రెండంతలు నరకపాత్రులనుగా చేయుచున్నారు. వీరికి అసలు ఆది అపోస్తులులబోధ గాని, మాదిరిగాని తెలియదు. ఆఖరికి బ్రన్‌హం కూడా ఆది అపోస్తులుల బోధగాని, మాదిరిగాని క్రైస్తవ మతశాఖలవారికి చూపించలేకపోయాడు. అతను ఒక బాప్టిస్ట్ మతశాఖ నుండి వచ్చిన వ్యక్తి. జీసస్ నేమ్ అనే మతశాఖను స్థాపించాడు. గనుక జీసస్ నేమ్ (యేసునామం) కూడా ఒక మతశాఖే గాని ఆది అపోస్తులులు స్థాపించిన సమాజము కాదు. గనుక యేసునామంవారి మోసమునుండి బయటకు రండి. సత్యాన్వేషణ చేయండి.

అపోస్తులులంతా "యషువ మెస్సీయ" నామమును బోధించారు ఆనామములోనే బాప్తిస్మములిచ్చి, రక్షణ నామముగా ప్రకటించారు. ఆ నామము కొరకే పోరాడమన్నారు. (అ॥కార్య॥ 2:38, 4:12, యూదా 1:3) అపోస్తులులుపయోగించిన "యషువ మెస్సీయ" నామమును రెండవ శతాబ్ధంలో ఈసోస్ క్రిస్టోస్‌గాను, 16వ శతాబ్ధంవరకు ఈసస్ క్రైస్ట్‌గాను (INRI) 17వ శతాబ్ధంలో జీసస్ క్రైస్ట్‌గాను, తర్జుమాదారులు మార్పుచేసి అసలు నామమమమును మరుగుచేసారు. మనుష్యులు తర్జుమాచేసి పెట్టిన ఈ నకిలీ నామములలో (ఈసోస్ క్రిస్టోస్, ఈసస్ క్రైస్ట, జీసస్ క్రైస్ట, యేసుక్రీస్తు, ఈసామస్సీ మొ॥నవి) రక్షణ లేదు ఉండదు. (అ॥కార్య॥ 4:12) గనుక యేసు నామం వారి మోసంలోపడి మోసపోక నేడైనా సత్యమును గ్రహించి, ఆనీచమైన మతశాఖనుండి బయటకు వచ్చి సత్యమును అంగీకరించవలసినదిగా కోరుచూ మీకై ఈ పత్రిక వ్రాయుచున్నాము. ఇంకనూ పూర్తి వివరములకు మమ్మును సంప్రదించండి. మీకు అన్నివిషయములు చెప్పగలము.

**ఆత్మ సమాజములతో చెప్పుచున్నమాట చెవిగలవాడు వినునుగాక!**

# మీరు క్రైస్తవులా! అయితే ఇది మీ కోసమే

క్రైస్తవులైన మీరు తెలుసుకోవలసింది ఎంతో వుంది. ఇది మీకు తెలుపడానికే కాదు, తీర్పు దినమున ఈ విషయాలు మాకు తెలియవు అని మీరు అనకుండా ఉండడానికే, ఒకరకంగా సాక్షార్థంగా మీకు తెలియపర్చేందుకే మీకోసం ప్రత్యేకంగా ప్రింట్ చేయించాము. మీరు చదివిన తర్వాత వేరొకరికి యివ్వండి.ఇందులో ఒక్క సువార్తే కాదు మరుగైన సత్యాలు ఎన్నో మీకు అందిస్తున్నాం. పూర్తి వివరాలు మీ ఆసక్తిని బట్టి యివ్వగలం. మీ ప్రశ్నలు, సందేహాలకి సమాధానములు మా దగ్గర ఉన్నాయండి. భయపడవలసింది లేదు. పరమతండ్రి బిడ్డలుగా చెప్పడం మా విధి:వినడం వినకపోవడం మీ ఇష్టం. క్రైస్తవ్యంలో ఉన్న అన్ని మతశాఖలను క్షుణ్ణంగా చదివాము. వాటిపై రీసెర్చి చేసాము. మేము చెప్పేది తప్పు అని నిరూపించగలవారెవరైనా ఉంటే వాదించడానికి, నిరూపించడానికి, ఒప్పించడానికి గల ఆధారాలు, బైబిళ్ళు, ఆత్మ ధైర్యము మాకుంది, క్రైస్తవ బోధకులందరూ ప్రజల్ని మోసం చేస్తున్నారు. సంఘాలలో, సంస్థలలో బంధించి రెండంతలు అగ్ని గుండానికి పంపిస్తున్నారు. మాయమాటలు చెప్పి వాళ్ళ భుక్తి కోసం, లగ్జరీ బ్రతుకుల కోసం, వాక్యాన్ని వారి స్వార్థానికి ఉపయోగించుకుంటూ మోసగిస్తున్నారు, పైకి ఎంత భక్తి నటించినా ఈ క్రైస్తవ బోధకులు చేసేది, చెప్పేది అంతా మోసమే.

రెండువేల సం॥ములకు భూమి అంతం అయిపోతుందన్నారు. కాలములు, సమయములు వీరికి తెలియకపోయినా ప్రసంగాలు చేసేసారు. ఇప్పుడు ఎవరూ నోరు ఎత్తడం లేదు. పెద్ద పెద్ద సంస్థలు నడిపే వాళ్ళు గూండాలుగాను, రౌడీలుగాను, రాజకీయ నాయకులతో కలసి వారి సంస్థలను కాపాడుకుంటున్నారు. బ్రతకలేని వాళ్లంతా బైబిలు పట్టుకొని పాస్టర్లలా అవతారాలు ఎత్తారు. చిన్నవాడి దగ్గర నుండి పై వాడి వరకు అంతా మోసమేతాండవమాడుతుంది. అందువలననే ఇన్ని మిషనులు, సంస్థలు, సంఘాలు, గ్రూపులు ఏర్పడినాయి. ఇవి అన్నీ సత్యాన్ని ఖూనీ చేసేస్తున్నాయి. అబద్ధాలను ఎంతో ధైర్యంగా సత్యాలుగా బోధించేస్తున్నారు.

ఉదాహరణకు: రోమన్ కేథలిక్ మిషన్ ఉంది, వాళ్ళకి ప్రత్యేకంగా బైబిలు ఉంది. వాళ్ళ బైబిల్లో హెబ్రీ 4:9 వచనం ఇలా ఉంది, **“కావున ఎట్లయినను సప్తమదిన విశ్రాంతి దేవుని ప్రజల కొరకై ఇంకను మిగిలియున్నది”** (పవిత్ర గ్రంథము-క్యాథలిక్ అనువాదము నుండి) సప్తమదినమంటే ఏడవదినమని అర్థం. మనకి ఏడవదినము ఏ రోజూ? శనివారం అదే విశ్రాంతిదినం. మత్తయి 28:1, మరి దానిని వారు పాటిస్తున్నారా? లేదు. బైబిలు ఎందుకు? పాటించడానికా లేక మన ఇష్టం వచ్చినట్లు నడుచుకోవడానికా? (గ్రీకు బైబిలు నందు ఆదివారము అను పదం లేదు. ఆదివారం అను తర్జుమా బైబిల్ సొసైటీ వారి కల్పన, మోసం). అటులనే దానినుండి బయటకువచ్చిన లూథరన్ సంఘం: బాప్తీస్మం అంటే పాపాలను కడుగుకోవడమనీ పశ్చాత్తాపం తర్వాత జరిగే క్రియ అనీ మనకు తెలుసు. అయితే అది చిన్నపిల్లలకు చిలకరింపు అని బాప్తిస్మాన్ని తప్పుదారి పట్టించింది. అది తప్పు అని ఎన్ని వాక్యాలు తీసి చూపించినా ఫలితం శూన్యం. దానినే **డినామినేషను** అంటారు. **డినామినేషన్ అంటేనే దయ్యం. దయ్యానికి మార్పు, మారుమనస్సు ఉండదు. అది మారదు. డినామినేషనులలో ఉన్నవారు కూడా అంతే, నరకానికి వెళ్లడానికైనా ఇష్టపడతారు గాని వాళ్ళ తప్పులు ఒప్పుకోరు, సత్యాన్ని గ్రహించరు. ఎవరైనా సత్యంలోకి నడిపిస్తుంటే తట్టుకోలేరు.** క్రైస్తవులందరు అలా మిషనులలో/డినామినేషన్‌లలో బందీలయ్యిపోయి (యెషయా 42:22) సాతానుబోధకుల ద్వారా రెండంతలు అగ్నిగుండానికి పయనిస్తున్నారు. మీరు నమ్మండి నమ్మకపోండి ఇది నిజం. క్రైస్తవులంటే రెండంతలు నరకానికి రక్షించబడినవారు. (మత్తయి 23:15) అందుకే అలాంటి తప్పుడుసంఘాలనుండి, తప్పుడు సిద్ధాంతాల నుండి బయటకు వచ్చి మిమ్మును మీరు వాక్యం ద్వారా రక్షించుకోండి. బైబిలు చెప్పే కొన్ని సత్యాలను వివరిస్తున్నాం. జాగ్రత్తగా బైబిలు వాక్యాలు చదువుతూ జ్ఞానులుకండి. అర్థంకాని విషయాలుంటే నిర్మొహమాటంగా మమ్మల్ని అడగండి మాకు వ్రాయండి. మీ సందేహములను మేము తీర్చగలం. ఇది మా వెబ్‌సైట్ **www.aotle-india.org**

| బైబిలు బోధ | సాతాను బోధ |
|---|---|
| 1. వాటిని తిమ దినమున నిశ్చయముగా చచ్చెదవు - ఆది 2:17 | మీరు చావనే చావరు. అది 3:4 ఇదే అబద్ధపు బోధ, సాతాను బోధ |
| 2. పరమ తండ్రి ఒక్కడే, ఆయన పేరు ఒక్కటే (ద్వితీ 5:7, జెకర్యా 14:9) అని బోధించుట తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ వాక్యంలో ముగ్గురుగా కనిపించినను ఆ ముగ్గురు ఒక్కరే గాని ముగ్గురు వ్యక్తులు కారు. ఒకే తత్వము ఒకే ఎలోహీం | త్రిత్వం (ముగ్గురు దేవుళ్ళు) దిత్వం (ఇద్దరు దేవుళ్ళు) (యూదులు త్రిత్వమును నమ్మరు). త్రిత్వ.దిత్వ సిద్ధాంతము అనునవి అన్య ఆచారం నుండివచ్చినది. |
| 3. ఏడవదినము విశ్రాంతిదినము. మత్తయి 28:1 నిర్గమ 20:8-11, అపో.కా. 13:42,44<br>బైబిలు క్యాలెండరులో ఏడవ దినము శెలవుదినము (అది 2:1-3) | ఆదివారము, ఏరోజైనా పరవాలేదు రోజులతో సంబంధం లేదు<br>రోమన్ క్యాలెండరు ప్రకారం ఆదివారము శెలవుదినము |
| 4. సాయంత్రం 6 గం॥ల నుండి మరుసటి సాయంత్రం 6 గం॥లకు ఒక రోజు (లేవీ 23:32 | అర్ధరాత్రి 12 గం॥ల నుండి మరుసటి అర్ధరాత్రి 12 గం॥లకు ఒకరోజు |
| 5. ఎలోహీం, యావె, యషువ మెస్సీయ అనునవి పరిశుద్ధ నామములు (ఒరిజినల్ బైబిల్) ప్రవక్తలు, శిష్యులు ఈ నామములలోనే బాప్తిస్మము లిచ్చినారు ప్రార్థించినారు, ప్రసంగించినారు, స్తుతించినారు, కీర్తించినారు. | దేవుడు, యెహోవ, యేసు, క్రీస్తు, దేవ, ప్రభువు, మొ॥నవి కల్పిత నామములు **(యేసుక్రీస్తు అంటే యెశోద సుతుడైన క్రిష్ణుని స్తుతించుట)** అని అర్థం అని ఒక బ్రాహ్మణుడు చెప్పినాడు. |
| 6. యషువ మెస్సీయ నామంలో ముంచి బాప్తీస్మమిచ్చుట (అ॥కార్య 2:38) ఆది అపోస్తులులంతా యషువ మెస్సీయ నామములోనే బాప్తీస్మము లిచ్చినారు యషువ మెస్సీయ నామములోనే బాప్తీస్మము లివ్వమని ప్రకటన చేసినారు అ॥కార్య. 8:16, 10:47, 48, 19:3-5 (ఒరిజినల్ (హిబ్రూ) బైబిల్‌లో చదవండి) | పిత, పుత్ర, పవిత్రాత్మ నామంలో చిలకరించుట, జెండా క్రింద దూర్చుట, తండ్రి కుమార పరిశుద్ధాత్మలో ముంచుట, యేసునామమున ముంచుట, మనుష్యుల నామములలో (బ్రన్‌హామ్, లహరీ) ముంచుట. |
| 7. ఏతనీమ్ అనే ఏడవ నెల 15వ తేదీ మెస్సీయ జన్మదినము | డిశెంబరు 25వ క్రీస్తు జన్మదినము అని ప్రజలను మోసగించుట |
| 8. అబీబ్ అనే మొదటి నెల 14వ తేది మెస్సీయ మరణ దినము (సంఖ్యా 28:16) | గుడ్ ఫ్రైడే రోజున క్రీస్తు మరణ దినమని భ్రమ పరుచుట |
| 9. మెస్సీయ శరీరము 3 రాత్రుళ్ళు 3 పగళ్ళు భూగర్భంలో ఉండెను (మత్తయి. 12:40) | 2 రాత్రుళ్ళు 1 పగలు ఉండుట గుడ్‌ఫ్రైడే - ఈస్టర్ సన్‌డే అనడం |
| 10. అబీబ్ అనే మొదటి నెల 17వ తేది పునరుత్థాన దినము | ఆదివారము పునరుత్థాన దినమని ప్రజలను మభ్యపెట్టుట |
| 11. మెస్సీయ రాత్రి భోజనము పస్కా రాత్రి సమయమందు ఆచరించుట (1కొరింధీ 11:23) రొట్టె ద్రాక్షరసం సం॥నకు ఒక్కసారే అబీబ్ 14వ తేదీన | ప్రభురాత్రి భోజనం అంటూ ఇష్టం వచ్చిన రోజున పగలు తినుట, ఆదివారం తినుట, ఏరోజైన తినుట అనునది. |
| 12. పాద ప్రక్షాళన ఉంది (యోహాను 13:14) | పాదాలు కడిగే అలవాటే లేదు. |
| 13. పస్కా, పులియని రొట్టెల, పెంతెకోస్తు, జ్ఞాపకార్థ శృంగధ్వని, పాప ప్రాయశ్చితార్థ, పర్ణశాలలు అంత్య మహాదినము పండుగలు (లేవీ 23 అధ్యా॥) (ద్వితీయో, 16:16) (1కొరింథి 5:7,8. అ॥కార్య 2:1, 20:16, 27:9 యోహాను 7:2, యోబు 24:1) | జానస్ జాతర జనవరి 1, క్రిస్టమస్ డిశెంబరు 25, గుడ్‌ఫ్రైడ్ ప్రతీ సం॥రము శుక్రవారమే, ఈస్టర్ - లెంట్ మొదలగునవి. |
| 14. సమాజంలో స్త్రీ బోధకురాండ్రు లేరు (1కొరి. 14:34) | యెజెబేలులంతా బోధకురాం డ్రే (ప్రకటన 2:20,) 1 తిమోతి 5:14,15 (పుతోను దయ్యాలు) అ॥కార్య 16:16 |
| 15. ఆహార నియమములు పాటించుమ పంది మాంసం, పొలుసులేని చేపలు తినకూడదు. (లేవీ 11వ అద్యా) (1 కొరింథి 10:25) | పవిత్ర, అపవిత్ర బేధము ఎంచకుండా అన్ని తినివేయవచ్చు అని ప్రజలను అపవిత్రులుగా చేయుట |
| 16. ధర్మశాస్త్రమునకు (613 ఆజ్ఞలు) విలువనిస్తూ జీవించుట (రోమా 7:1,7, మత్తయి 5:17,18) | ధర్మశాస్త్రం కొట్టి వేయబడినదని బోధిస్తు కృప అంటూ పాపం చెయ్యడం |
| 17. ఇశ్రాయేలీయులను (యూదులను) ప్రేమించుట వారిని వెంబడించుట. (జెకర్యా 8:23) (1 సమూ. 17:10,25, 26) (ఎఫెసీ 2:19,20) | యూదులతో సంబంధం లేదంటూ వారిని ద్వేషించుట, వారిని విడిచి నడుచుట |
| 18. యాజకుడు పెండ్లి చేసుకోవచ్చును ఏకపత్నీవ్రతుడుగా జీవించవలెను. (లేవీ 21:7,13, 1తిమోతి 3:1-5, హెబ్రీ 13:4) | సువార్తికులు, సేవకులు పెండ్లిని నిషేధించుట కేథలిక్కులు, ది పెంతెకోస్తునారు (1తిమో. 4:1-3 5:15) |
| 19. యావె నాయకుడు, రాజు యావె యే మార్గం (మీకా 2:13) | సేవకుడే నాయకుడు, రాజు అనేక మార్గాలు |
| 20. యావె యే రెవరెండ్ మిగిలినవారు అందరూ సహోదరులు (కీర్త 111:9) | పాస్టర్లే రెవరెండ్లు, రైట్‌రెవరెండ్లు అందరూ హెచ్చించుకునే సాతాన్లే |
| 21. మెస్సీయ తల్లి మరియు ఒక విశ్వాసి మాత్రమే, ఆమె ఒక స్త్రీ (అ.కార్య 1:14). | మరియను కన్యకగా బోధించుట, పూజించుట, విగ్రహముగా నిలుపుట |
| 22. యావె నియామక కాలములు (లేవి 23:24) ప్రత్యేక పరిశుద్ధ సమాజపు దినములు కలవు నెలపొడుపు విశ్రాంతి దినములు కలవు (కొలస్సీ 2:16) | అన్ని దినములు సమానమే అంటారు. ఈస్టర్, లెంట్, మట్టల ఆదివారం, భస్మ బుధవారం అంటుంటారు. |
| 23. ప్రత్యేకమైన జీవితం, సమర్పణ (అ॥కార్య 13:2) | లోకంతో లోకంలో జీవించుట |
| 24. దశమభాగం యిచ్చుట ఉన్నది ప్రత్యేక పండుగ కానుకలిచ్చుట కలదు | చందాలిస్తారు. దశమ భాగం ఇవ్వక పోయినా పర్వాలేదు అంటారు |
| 25. సమాజం అని పిలవబడుతుంది. (అ॥కార్య 13:42) | సంస్థ, సంఘము అని అంటారు |
| 26. పరిశుద్ధాత్మ ఈ సమాజమునకు ఆదరణకర్త, బోధకుడు (1 యెహా. 2:27) | భ్రయపరచు ఆత్మ, మోసపరచు ఆత్మ స్వంత బోధ, ఎవరి బోధ వారిది |
| 27. మెస్సీయ స్వరము కలిగినది (యెహా. 10:15) | అన్యుల స్వరము కలిగినది. |
| 28. షలోమ్ (లూకా 10:5,6 24:36) చెపుతూ పలుకరిస్తారు (రోమా 16:16) | ప్రైజ్ ది లార్డ్, మరనాత, నమస్తే, వందనములు మొ॥ మాటలు ఉపయోగిస్తారు. |
| 29. విశ్వసించిన వారంతా ఏకాత్మ, ఏక హృదయం కలిగి ఉంటారు. ఒకే ఒక బోధ ఒకే ఒక స్వరం (అ॥కార్య 4:32) | రకరకాల ఆత్మలు, రకరకాల హృదయాలు 10 వేల బోధలు, 10వేల స్వరాలు |
| 30. మెస్సీయ మ్రానుపై వ్రేలాడెను (గలతీ 3:14) | సిలువపై వ్రేలాడెనని అంటారు |
| 31. క్షమించడము, చేర్చుకోవడముంది (ఫిలెమోను 1 అధ్యాయం) | వెలివేస్తారు. నిందలు మోపుతారు, కోర్టులకెక్కుతారు, వేరైపోతారు. |
| 32. విశ్వాసం మీద ఆధారపడుతూ సేవ చెయ్యడం (పరమ 8:5) | కూలిబోధ, డబ్బుబోధ, జీతగాళ్ళబోధ (మీకా 3:11, మత్తయి 28:15) పౌలు డేరాలు కుట్టాడు అంటారు |
| 33. ఏర్పాటు చేయబడిన స్థలం యెరూషలేం (అ॥కార్య 8:1) | మిగతా స్థలాలన్నీ స్వార్థమే, భుక్తి కొరకు ఏర్పరచుకొన్న ఆశ్రమాలు |
| 34. పాత నిబంధన అంటే మేకల యొక్కయు, ఎడ్లయొక్కయు, కోడెలయొక్క రక్తం హెబ్రీ 9:12,13, నిర్గమ 24:8.<br>కొత్త నిబంధన అంటే మెస్సీయ రక్తం (మత్తయి 26:28, మార్కు 14:24, లూకా 22:20. | ఆదికాండము నుండి మలాకీ వరకూ అంటున్నారు. కొందరు ఆదికాండము నుండి యోహాను సువార్త వరకు అంటున్నారు<br>మత్తయి నుండి ప్రకటన వరకు అంటున్నారు. కొందరు అ॥కార్య నుండి ప్రకటన వరకు అంటున్నారు. |
| 35. బైబిల్ క్యాలెండర్ కలిగి ఉన్నది. | గ్రిగోరియన్ (ప్రపంచ) క్యాలెండర్ |
| **1. అబీబ్ ............ ఎస్తేరు 3:7**<br>**2. జీవ్ ............ 1 రాజులు 6:1**<br>**3 సీవాన్ ............ ఎస్తేరు 8:9**<br>**4. నాల్గవ నెల ............ జెకర్యా 8:19**<br>**5. ఐదవ నెల ............ ఎజ్రా 7:9**<br>**6. ఎలూల్ ............ సెహెమ్యా 6:15**<br>**7. ఏతనీమ్ ............ 1రాజులు 8:2**<br>**8. బూల్ ............ 1 రాజులు 6:38**<br>**9. కిస్లేవ్ ............ నెహెమ్యా 1:1**<br>**10. టెబేత్ ............ ఎస్తేరు 1:6**<br>**11. శెబాత్ ............ జెకర్యా 1:7**<br>**12. అదార్ ............ ఎస్తేరు 3:7** | **1. జనవరి**<br>**2. ఫిబ్రవరి**<br>**3. మార్చి**<br>**4. ఏప్రియల్**<br>**5. మే**<br>**6. జూన్**<br>**7. జూలై**<br>**8. ఆగష్టు**<br>**9. సెప్టెంబర్**<br>**10. అక్టోబర్**<br>**11. నవంబర్**<br>**12. డిసెంబర్** |
| 36. సమాజం పేరు వాక్యానికి సరిపడి ఉంటుంది. (1తిమోతి 3:15) (జీవముగల ఎలోహీం సమాజము) | రోమన్ కథోలిక్, లూథరన్, బాప్తిస్టు, పెంతుకోస్తు, అంటూ వాళ్ల సొంత బోర్డులు తగిలిస్తారు. |
| 37. అన్ని సమాజాలకు ఒకటే క్రమం (2 కొరింథీ 11:28, 1 కొరింథీ 4:17) | ప్రతి సంఘానికి ఒక్కొక్క క్రమం ఎవరి ఇష్టం వారిది. న్యాయాధి 21:25 |
| 38. అంత్యదినాలంటే అపోస్తులుల కాలం నుండి (అ॥కార్య 2:17 దాని. 12:9) | ఇప్పటి కాలమే అంత్య దినములు అంటారు |
| 39. **YNRI** అని మ్రాను మీద వ్రాయబడింది **Y** యషువను సూచిస్తుంది (మత్తయి 27:37) (యషువ నజరేనస్ రెక్స్ ఇండోరియమ్) మూడు భాషలలో వ్రాయబడినది. | **INRI** అని సిలువపై పెట్టారని అంటారు **I** ఈసోస్ అనే గ్రీకు దేవతను సూచిస్తుంది. |
| 40. యషువ మెస్సీయ, సౌలు హెబ్రీ భాషలో మాట్లాడారు (అ॥కార్య 26:14. 22:2) | గ్రీకు, అరామిక్ బాషల్లోనే మాట్లాడారని అంటారు |
| 41. సత్యవాక్య సంబంధులు స్వతంత్రులు (2 కొరింథి 3:17, యోహాను 8:32) | మనుష్యుల దాసులు, మిషను బానిసలు, సంస్థలలో కూలి బోధకులు |
| 42. సంగీత వాయిద్యములు కలవు 1 దిన 15:15,16, కొలస్సీ 3:16 ఎఫెసీ 5:19, ప్రకటన 15:2,4. | సంగీత వాయిద్యములు లేవందురు. (ఎందుకంటే దురాత్మశక్తులకు సంగీతమంటే భయం. 1 సమూ 16:14-23) |

ప్రియ పాఠకులారా! ఇవి కేవలం కొన్ని ముఖ్యమైన వ్యత్యాసములు, పూర్తి వివరాలు ఒక్కొక్క దాని గూర్చి మీరు చదవాలనుకుంటే మాకువ్రాయండి. బైబిలు క్యాలెండరు. బైబిల్లో లోతైన విషయములు తెలియపర్చగలము. సందేహించక మాకు వ్రాయండి.

మానవకల్పితములు మెస్సీయకు విరుద్ధములు, వాక్యానికి అడ్డురాళ్ళు, మానవ కల్పితములు అనుసరించువారు వాక్యమునకు ప్రాధాన్యత ఇవ్వరని బైబిలు చెపుతుంది. అట్టివారు ఆ దినమున సర్వాధికారి! అంటే క్రమము చేయువారలారా నా యొద్దనుండి పొండనే స్వరమును విని అగ్నిగుండమునకు వెళ్లవలసి ఉంటుంది. లూకా 6:46.

1. మనుష్యుల ఆజ్ఞలు పద్ధతులు ........................................ (కొలస్సీ 2:20)
2. మనుష్యుల కట్టడలు........................................ (తీతు 1:14)
3. మనుష్యులు కల్పించిన పద్ధతులు........................................ (మత్తయి 15:9)
4. మనుష్యుల సంగతులు ఆలోచించువారు ........................................ (మత్తయి 16:23)
5. మనుష్యుల నిందలకు భయపడువారు ........................................ (యెషయా 5:17)
6. మనుష్యులకు భయపడేవారు ........................................ (యెషయా 51:12)
7. మానవ భయభక్తులు గలవారు ........................................ (యెషయా 29:13)
8. మానవ కట్టడలు అనుసరించేవారు ........................................ (మీకా 6:16)
9. మానవ పద్ధతులు అనుసరించేవారు ........................................ (హోషేయ 5:11)
10. సమాజానికి భయపడేవారు ........................................ (యోహాను 12:42)
11. ప్రజల వెలివేతలకు భయపడువారు........................................ (యెషయా 8:12)
12. మహా సమూహమునకు భయపడువారు........................................ (యోబు 31:34)
13. శోధనలకు, శ్రమలకు, హింసలకు భయపడువారు........................................ (మార్కు 4:17)
14. పిరికివారై భయపడి కృంగువారు........................................ (ద్వితీ 20:1-9)
15. పనికిమాలిన వారిని వెంబడించువారు........................................ (2సమూ 20:1,2)
16. లాభం కోసం, కేవలం తిండి కోసం నమ్ముకొనేవారు........................................ (యోహాను 6:26,27)
17. పదవులకోసం, పొలాల కోసం ప్రాకులాడేవారు........................................ (మత్తయి 23:23)
18. సెంటిమెంట్స్ కలిగినవారు ........................................ (మత్తయి 8:21,22)
19. న్యాయ సభలకు, చెరసాలకు భయపడువారు ........................................ (లూకా 21:22)
20. ఐహిక విచారం వల్ల అణచివేయబడినవారు........................................ (మార్కు 4:19)

పరలోకమునకు అర్హులు కారు. కావున లేఖనములను పరిశీలించి, పరిశోధించి (అ॥కార్య 17:11) సత్యమును గ్రహించవలసిన బాధ్యత ప్రతీ వ్యక్తికి ఉన్నది. మానవ కల్పిత బోధలు బోధించువారు కొన్ని సార్లు బైబిలు నుండే వాక్యములు చూపిస్తారు. కాని అవి సంపూర్ణమైన అర్థము నియ్యవు. అక్షరజ్ఞానము వేరు ఆత్మజ్ఞానము వేరు. వాక్యము సత్యము. వాక్య సారాంశము సత్యము. గనుక చాలా జాగరూకతతో వాక్యమును ధ్యానించి పరిశీలించవలసియున్నది. మీ అనుమానాలు, సందేహాలు మాకు వ్రాయండి. మానవకల్పిత బోధలనుండి బయటకురండి, సత్యమును గ్రహించండి.

**గమనిక: "కాబట్టి మీలో ఎవరి నాశనము విషయమైనను నేను దోషినికానని నేడు మిమ్మును సాక్ష్యము పెట్టుచున్నాను ఎలోహీం సంకల్పమంతయు మీకు తెలుపకుండా నేనేమియు దాచుకొనలేదు" అ॥కార్య 20:26,27.**

**జాగ్రత్త : "మనము సత్యమును గూర్చి అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధి పూర్వకముగా పాపము చేసిన యెడల పాపమునకు బలి యికను ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురు చూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును" హెబ్రీ 10:26,27. గనుక జాగ్రత్త.**

"మీకు సంపూర్ణమైన సత్యమును గూర్చిన వివరణ కావలసినచో, సత్యాన్వేషులైన మీకొరకు తెలుగులోను, ఇంగ్లీషులోను ఒక మంచి వెబ్‌సైటును మేము పెట్టుట జరిగినది. దయతో మీరు మన వెబ్‌సైట్ **(www.aotle-India.org)** ను దర్శించండి అందులో అనేకమైన వర్తమానములు మీ కొరకై పొందుపరచాము"

**"ఆత్మ సమాజములతో చెప్పుచున్న మాట చెవిగలవారు వినునుగాక" ప్రకటన 2:7**

**యషువ మెస్సీయ మిమ్మును అత్యధికముగా ఆశీర్వదించును గాక!**

# యషువ మెస్సీయ నిజమరణ - పునరుత్థాన దినములు

## The Impalement and Resurrection of Yahshua Messiah

యషువ మెస్సీయ పస్కా పశువుగా (1కొరింథీ 5:7) బైబిలు క్యాలెండరు ననుసరించి మొదటినెల 14వ దినమున (సంఖ్యా 28:16) మరణించాడు. లేఖనముల ప్రకారంగా ఆయన పుట్టి ఆయన మరణించవలసిఉంది (1కొరింథీ15:3,4) అక్షరానుసారమైన ప్రవచనం ప్రకారం ఆయన అర్ధవారమున (బుధవారము) బలులు, నైవేద్యములు నిలిపివేయవలసిఉన్నది (దానియేలు 9:27) మొదటి నెల 14వ తేదీ లేఖనాల ప్రకారం అర్ధవారమైయుండాలి గాని శుక్రవారము కానేకాదు. గనుక గుడ్ ఫ్రైడే - ఈస్టర్ సన్ డే అనునది కేథలిక్కుల అబద్ధాన్ని నమ్మి ప్రచారం చేయుట సాతాను పని. పస్కా (PASSOVER) అని ఉండవలసిన చోట ఈస్టర్ (EASTER) అనే పదాన్ని బైబిలు తర్జుమాదారులు కలిపి చెరిపారు అ॥కార్య 12:4 లోని వాక్యం తెలుగు బైబిల్లోను, ఇంగ్లీషు బైబిల్లోను చూడండి, మెస్సీయ మరణ దినమును తేదీతోను అర్ధవారముతోను ముడిపడి బైబిలు చెపుతుండగా, ఈ బోధకులందరూ గుడ్ ఫ్రై డే అంటూ వారమును పట్టుకొని ప్రజలను మోసగించుట ఏమిటి? సర్వలోకమును మోసపుచ్చుచున్న సాతాను (ప్రకటన 12:9) బోధను ప్రజలు నమ్ముట ఏమిటి? నీసాన్ 14వ తేదీ అర్ధవారమైన బుధవారమని బైబిలు చెపుతుంటే శుక్రవారమెలా అవుతుంది? అయినా ప్రతీ సం॥ము నీసాన్ 14 శుక్రవారమే ఎలా వస్తుందో మరి ఈ బోధకులే వివరించాలి. వ్యభిచారులైన చెడ్డతరమువారు మెస్సీయను సూచన క్రియ చూపించమని అడిగినపుడు, ప్రవక్తయైన యోనాను గూర్చిన సూచన క్రియను వారికి అనుగ్రహిస్తానని చెపుతూ (యోనా 1:17, మత్తయి 12:40) మూడు రాత్రుళ్ళు - మూడు పగళ్ళు భూగర్భంలో ఉంటానని చెప్పిన ఆయన మాట ఈ అబద్ధపు బోధకులకు, అబద్ధములను నమ్మే విశ్వాసులకు అవసరంలేదా? అరణ్యములో మోషే ఇత్తడి సర్పమును ఎలా ఎత్తెనో అలా మెస్సీయ ఎత్తుబడునని (సంఖ్యా 21:8,9, యోహాను 3:14,15) బైబిలు చెపుతుంటే "సిలువ" మీద చనిపోయాడంటూ మ్రానును మరుగుచేసారు. గనుక ప్రియులారా! అబద్ధములను వదిలి, సత్యమును వెంబడించండి. క్రింది భాగంలోని చార్టును పరిశీలించండి.



**(సంఖ్యా 21:8,9 యోహాను 3:14,15)**

**నీసాన్ 14 బుధవారం :** రమారమి 3 గం॥లకు ఆయన చనిపోయాడు. అది పస్కాను సిద్ధపరచు దినం. (మత్తయి 27:46,50).

**నీసాన్ 15 గురువారము :** పులియని రొట్టెల పండుగ మొదటి విశ్రాంతిదినం (యోహాను 19:31)

**నీసాన్ 16 శుక్రవారము :** స్త్రీలు సుగంధ ద్రవ్యాలు సిద్ధపర్చిన దినం (మార్కు 16:1).

**నీసాన్ 17 శనివారము :** షబ్బాతు రోజు అందరు విశ్రమించిన దినం (లూకా 23:56) అంత్య గడియలలో ఆయన లేచాడు.

**నీసాన్ 18 ఆదివారము :** స్త్రీలు ఖాళీ సమాధిని దర్శించిన దినం (మార్కు 16:9,20 వచనములు ప్రాచీన ప్రతులో లేవు) గనుక గుడ్ ఫ్రై డే - ఈస్టర్ సన్‌డే అనునది అబద్ధ బోధకుల కట్టుకథ ఈ పాస్టర్లు చెప్పేకథలన్నీ కల్పనాకథలు, అల్లినవి. అవి వాక్యంలో లేనివి. వాక్యం ద్వారా బుజువైన సత్యమేమంటే **మెస్సీయ మరణదినము నీసాన్ 14 ఆయన పునరుత్థానదినము నీసాన్ 17** అని **బైబిలు చెబుతుంది. గనుక గుడ్‌ఫ్రైడే - ఈస్టర్ సండే అనునది వాక్యం విరోద ఆచారం. గనుక మీకేది కావాలో మీరే నిర్ణయించుకోండి.**

### మూడు భాషలలో వ్రాయబడెను : యోహాను 19:20

1. హెబ్రీ : యషువ హ నజ్రీ మెలెక్ హ యహుదిమ్
2. గ్రీకు : యషువ హ నజరోయస్ హు బుసిలియస్ ఐయోడయన్
3. రోమా : యషువ నజరీనస్ రెక్స్ ఇడోరమ్ (INRI)

**అరణ్యంలో మోషే ఇత్తడి సర్పమును ఏలాగున ఎత్తెనో మనుష్య కుమారుడు అలా ఎత్తబడవలెను.**



## మన ఎలోహీం మరియు సర్వాధికారి యషువ మెస్సీయ నిజమరణ పునత్థాన దినములు



### మూడు రాత్రుళ్ళు మూడు పగళ్ళు (72 గంటలు)

**యోనా 1:17, మత్తయి 12:40**

రోజు ప్రారంభం : రాత్రి ముందు పగలు తరువాత ఆది 1:5, లేవీ 23:32, నెహెమ్యా 13:19, యోహాను 11:9 (పగలు 12 గం॥లు)

| నీసాన్ 14 | | నీసాన్ 15 | | నీసాన్ 16 | | నీసాన్ 17 | | నీసాన్ 18 | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు |
| పస్కా ఆచరించుట<br>గెత్సెమనేలో ప్రార్థించుట<br>ఆ రాత్రి పట్టబడుట | మ్రానుపై వ్రేలాడుట<br>మరణించిన సమయం<br>సమాధి చేయబడిన సమయం | మొదటి దినము | | రెండవ దినము | | మూడవ దినము | పునరుత్థానుడైన సమయం | ఖాళీ సమాధి | **ఉదయం**<br>మత్తయి: 28:5,10<br>మార్కు 16:2,8<br>లూకా 24:1,12<br>యోహాను 20:1,18<br>**సాయంత్రం**<br>మత్తయి :28:16,20<br>లూకా 24:13,53<br>యోహాను 20:19,25 |
| **బుధవారము** | | **గురువారము** | | **శుక్రవారము** | | **శనివారము** | | **ఆదివారము** | |
| అర్ధవారము దానియేలు 9:27 (అక్షరార్ధం)<br>పస్కాను సిద్ధపరుచు దినం సంఖ్యా 28:16<br>లేవి 23:5, మార్కు 15:42<br>లూకా 23:54, యోహాను 19:14,42<br>**మరణదినము** | | పులియని రొట్టెల పండుగ విశ్రాంతిదినము<br>**ఖొడేష్ మిక్రా** (పరిశుద్ధ సమాజపు దినము)<br>లేవి 23:7, సంఖ్యా 28:18<br>మార్కు 15:42, లూకా 23:54 | | సుగంధ ద్రవ్యాలు కొనిన రోజు, మార్కు 16:1<br>లూకా 23:55 | | వారపు విశ్రాంతిదినము మత్తయి 28:1<br>**షబ్బాత్** (వారపు విశ్రాంతిదినము)<br>షబ్బాతుని ఆచరించిన దినము లూక 23:56<br>ప్రభువు దినము మార్కు 2:28 ప్రకటన 1:10<br>**పునరుత్థాన దినము** | | సూర్యారాధన దినము<br>ఖాళీ సమాధిని దర్శించిన దినము<br>మార్కు 16:9,20 వచనములు ప్రాచీన ప్రతులో లేవు | |

Designed by
Bro Isaac E. Kusuma
website : www.aotle-india.org
e-mail:isaacekusuma@gmail.com

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram-533 253. E.G.Dt.
and Published at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved.